

# TURKEY REDISCOVERD

(Telugu)

# టర్కీ

## గ్లోబల్ సందేశ సామ్రాజ్యం


మూలం

మౌలానా వహీదుద్దీన్ ఖాన్

అనువాదం

ఎం.డి. గౌస్ మౌర్య

TURKEY REDISCOVERD

(Telugu)

# టర్కీ

## (గ్లోబల్ సందేశ సామ్రాజ్యం)


మూలం

మౌలానా వహీదుద్దీన్ ఖాన్

అనువాదం

ఎం.డి. గౌస్ మౌర్య

Telugu Translation by
**MD GOUSE MOURYA**
Contact:9533413339

No prior permission is required from the publisher for translation of this book and publication of its translation into any language

**First Edition: 2022**

**Goodword Books**
1, Nizamuddin West Market
New Delhi - 110 013
email : info@goodwordbooks.com
printed in india
**Contact : 9394003049, 9573522690**

# Contents

1. టర్కీ ఆవిష్కరణ............1
2. తుర్కియేతో నా అనుబంధం............2
3. ఒక సూచనాత్మక ఉదాహరణ............6
4. టర్కీ నూతన పాత్ర............9
5. కరవాల యుగం ముగింపు............11
6. తుర్కియేకు ఉన్న ప్లస్ పాయింట్............13
7. ప్రవక్త ప్రవచన............14
8. రాజకీయ నమూనా వల్ల నష్టం............14
9. ఫికాహ్ నమూన వల్ల జరిగిన నష్టం............16
10. తుర్కియే పాత్ర............19
11. కమాలిజం వాస్తవికత............21
12. టర్కీ ఆధునిక స్వరూపం............22
13. రాడికల్ మార్పు............25
14. సందేశ సామ్రాజ్యం (Dawah Empire)............27
15. నవీన శకం - నూతన అవకాశాలు............29
16. టర్కీ కి చెందిన ఇస్లాం చరిత్ర ............30

17. టర్కీ ఆధునిక పాత్ర ............................................ 33
18. ప్రవక్త మిషన్ ............................................ 35
19. ప్రవక్త సోధరులు (ఇఖ్వానె రసూల్) ............................ 38
20. సంగ్రహ పాత్ర (ఇజ్తెహాది రోల్) ............................... 40
21. మనువు నావ ............................................ 43
22. నోవాహు నావ - టర్కీ ...................................... 45
23. టర్కీ ఎంపిక ............................................ 47
24. సందేశ దాత గుమ్మంలోకి సందేశ గ్రహీత ......................... 48
25. గ్లోబల్ సందేశం ........................................... 49

# 1. టర్కీ ఆవిష్కరణ

క్రీస్తు శకం 610 వ సంవత్సరములో ఇస్లాం ప్రవక్త మొహమ్మద్ తన మిషన్ ను ప్రారంభించారు. దాదాపు 13 ఏళ్ల తర్వాత, అనగా క్రీస్తు శకం 62లో ఆయన మక్కా నుండి మదీనాకు వెళ్లారు. ఈ కాలాన్ని ఇస్లాం చరిత్రలో ''హిజ్రత్'' అనడం జరుగుతుంది. హిజ్రత్ కంటే మునుపు ఆయన ఒక భవిష్యవాణి తెలియజేశారు. దాని గురించిన వాక్యాలు ఒక హదీసులో ఇలా ఉన్నాయి.

''నాకు ఒక బస్తీ గురించి ఆజ్ఞాపించడం జరిగింది. అది మిగతా బస్తీలన్నిటిని తినేస్తుంది. జనాలు దానిని యస్రిబ్ అని పిలుస్తారు. కానీ అది మదీనా.'' -సహీ బుఖారి 1748

ఈ హదీసులో మదీనకు ఉన్న అనిర్వచనీయ ఘనత గురించి లేదు. వాస్తవం ఏమిటంటే, ఈ హదీసులో ఒక చారిత్రక నియమం తెలపడం జరిగింది. ఈ నియమం చరిత్రలో అనేక సార్లు సంభవించింది. అదే నియమం మదీనా విషయంలోను నిరూపితమైంది. ఈ సంఘటన ముహమ్మద్ ప్రవక్త వారు మక్కా నుండి మదీనాకు వలస వచ్చి, తన ప్రవక్తృత్వ మిషన్ కు చెందిన ప్రణాళికను ఏర్పాటు చేసుకున్న తర్వాత సంబంధించింది. ప్రవక్త మక్కాలో ఉన్నప్పుడు ఆయన మిషన్ ఆచరణాత్మకంగా ఒక స్థానిక మిషన్ స్థాయిని కలిగి ఉంది. కానీ ఆయన హిజ్రత్ చేసి మదీనా చేరుకున్నాక ఈ మిషన్ అతి తక్కువ వ్యవధిలో దేశమంతటా వ్యాపించిందని చరిత్ర తెలియజేస్తుంది. అప్పటివరకు ఈ వ్యవహారంలో భవిష్యత్తులో ఏమీ జరగనుందో ఎవరికి తెలియదు.

దీని ద్వారా తెలిసిందేమిటంటే ఏ ప్రాంతమైన పైకి ఒక సాధారణ ప్రాంతంగా మాత్రమే కనిపిస్తుంది. కానీ ఆది విస్తృత అవకాశాలను తనలో ఇముడ్చుకుని ఉంటుంది. దాని భౌగోళిక సరిహద్దులు పరిమితంగా ఉంటాయి. కానీ దాని అవకాశాల హద్దులు ఎంత విస్తృతంగా ఉంటాయంటే, అవి మిగతా ప్రాంతాలన్నిటినీ తన పరిధిలోనికి తీసుకువచ్చే సామర్థ్యం కలిగి ఉంటాయి. ఈ పుస్తక రచయిత దృష్టిలో తుర్కియే కూడా ఇలాంటి ఒక ప్రాంతమే. ఇస్లాం సందేశ కార్యంలో, ఆధునిక కాలంలో ఒక విశ్వవిఖ్యాత పాత్ర పోషించే సంభావ్యతలన్నీ తుర్కియేకు ఉన్నాయి. తుర్కీకు మిగతా ఇస్లామిక్ దేశాల నడుమ భాషాపరమైన అంతరం

(language gap) ఉండేది. అందువల్ల మిగతా ముస్లిం దేశాల ప్రజలు తుర్కీలోని ఈ సంభావ్యత (potential)లను ఆచరణాత్మకంగా గుర్తించలేకపోయారు.

ఏ ప్రాంతంలోనైనా ఈ సంభావ్యతలు యాదృచ్ఛికంగా జనించవు. అవి ఒక సుదీర్ఘకాలం గడిచాక సంభవిస్తాయి. ఆ ప్రాంత భౌగోళికత, దాని చరిత్ర, దాని సామాజిక పరిస్థితులు, అక్కడి ప్రజల స్వభావం, అక్కడి సంస్థలు (institutions), అక్కడ జరిగే సంఘటనలు, సంఘర్షణలు మొదలగునవన్నీ దాని నిర్మాణంలో తమ వంతు పాత్రను పోషిస్తాయి. ఏ నాయకుడు లేదా సంస్కర్త స్వయంగా ఈ సంఘటనలను ఉనికిలోకి తీసుకొని రాడు. అతను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తర్వాత, ఆ ప్రాంతంలోని సంభావ్యతలను అన్వేషించి, ఒక తెలివైన ప్రణాళిక ద్వారా ఆ సంభావ్యతలను వాస్తవం చేస్తాడు.

ఇప్పుడు మనం సమీక్షిస్తున్న వ్యాసంలో కూడా ఇదేవిధంగా తుర్కియే గురించి అధ్యయనం చేయడం జరిగింది. ఇది కేవలం ఒక వ్యాసం మాత్రమే కాదు. ఇది తుర్కీ గురించి రచయిత విజన్ (vision). ఇదొక మిషన్ కు చెందిన చార్టర్ (charter). ఇది తుర్కియే వర్తమాన వెలుగులో దాని భవిష్యత్తు గురించిన ఒక పాఠం.

## 2. తుర్కియేతో నా అనుబంధం

1938లో నేను నా విద్యాభ్యాసం కోసం ఇండియాలోని ఒక అరబీ మద్రాసా (అల్ ఇస్లాహ్) లో చేరాను. అదే ఏడాది తుర్కీయేలో ముస్తఫా కమాల్ అతాతుర్క్ మరణించాడు. ఆ విధంగా నేను 75 ఏళ్లుగా తుర్కీయే, అతాతుర్కుల పేర్లను వింటూనే ఉన్నాను. ఈ అంశం గురించి ఉర్దూ, అరబి, ఆంగ్ల భాషలలో రాయబడిన దాంట్లోంచి చాలా ఎక్కువ భాగం నేను చదివాను. కానీ వాస్తవంగా టర్కీ వాస్తవికత ఏమిటన్న విషయంలో అత్యధికుల మాదిరి నేను కూడా అజ్ఞానంలో బ్రతుకుతుంటిని. టర్కీ, అతా తుర్కుల గురించి నా మేధస్సులో ఇతరులు బీజం వేసిన సమాచారం కారణంగా ఒక ప్రతికూల భావం కలిగి ఉంటిని. ఆ భావం నేటి వరకు కొనసాగింది.

మే నెల ఒకటవ తేదీ 2012లో నాకు మొదటిసారి టర్కీని సందర్శించే అవకాశం వచ్చింది. ప్రవక్త జీవిత చరిత్ర మీద జరుగుతున్న ఒక ఇంటర్నేషనల్ కాన్ఫరెన్సో పాల్గొనడం కోసం

టర్కీకి ప్రయాణించాల్సి వచ్చింది. అందులో 60 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఒక వారం రోజుల పాటు టర్కీలో బస చేసే అవకాశం వచ్చింది. ఈ ప్రయాణం నాకు తుర్కియేను ఆవిష్కరించడంతో సమానం అయ్యింది. 5 మే 2012లో తురికిలోనే ఒక నగరం (Gaziantep) లో జరిగిన కాన్ఫరెన్స్లో ప్రారంభ ప్రసంగం చేస్తూ ఆరంభంలో నేను ఇలా పలికాను.

It was my first visit to Turkey, but

it Proved to be a discovery visit.

అంతకుమునుపు నాకు టర్కీ గురించి కేవలం ఇతరులు అందించిన సమాచారం మేరకే తెలుసు. కానీ నేను స్వయంగా టర్కిని సందర్శించాక దీనిని లోతుగా పరిశీలించి, నేరుగా దాని గురించి తెలుసుకునే అవకాశం దీని పరిణామంగా వెలుగులోకి వచ్చిన సంఘటన గురించి ఒక్క మాటలో చెప్పాలంటే ''నేను తుర్కీయేను మళ్ళీ ఆవిష్కరించాను'' అని చెప్పవచ్చు.

అతా తుర్క్ అధికారం చేజిక్కించుకుని తుర్కీయేలో మతాన్ని అంతమొందించే ప్రయత్నం చేశాడని నేను పుస్తకాలలో చదివాను. ఉదాహరణకు ''ఆయన అజాన్ ను అరబీలో కాకుండా తుర్కిలో ఇవ్వమని ఆదేశించడం, ఒక చట్టం ద్వారా టర్కీలో ఆనవాయితీగా వస్తున్న టోపి పై ఆంక్షలు విధించి పాశ్చాతులు తొడిగే హాట్ ను పెట్టుకోమని చెప్పడం, ఆయన మస్జిద్లను మ్యూజియంలుగా మార్చడం, ఆయన ఖురాన్ పై అంక్షలు విధించడం వగైరా... కానీ నేను అక్కడికి చేరుకున్నప్పుడు మస్జిద్ల నుండి లౌడ్ స్పీకర్లలో అరబీ భాషలోనే అజాన్ వినిపించింది. నేను ఇండియా, ఇతర దేశాలలో జనాలు ఏ విధంగా నమాజ్ చేస్తుండగా చూశానో, అదేవిధంగా ఇక్కడ జనాలు కూడా నమాజ్ చేయడం నేను చూశాను. మా ఈ ప్రయాణం మొత్తం లో ఎక్కడ కూడా ఆ పాశ్చాత్య హాట్ లను తొడిగిన వారిని నేను చూడలేదు. కాన్ఫరెన్స్ మొదలయ్యాక ఇక్కడ ఒక తుర్కీ ఖారి (ఖురాన్ని శ్రావ్యంగా పఠించే వ్యక్తి) కేవలం అరబ్ శైలిలోనే ఖురాన్ను పఠించాడు. ఈ విషయాలన్నీ చూసి నేను బహుశా తుర్కియేకు బదులు ఇతర దేశంలో ఉన్నానేమో అనుకున్నాను. కానీ పలుమార్లు జరుగుతున్న అనుభవాలు, నేను టర్కీలోనే ఉన్నానని నమ్మకం కలిగేలా చేశాయి.

జనాలు తమకు అసౌకర్యగా అనిపించే విషయాల గురించి అతిశయించి చెప్పడం సర్వసాధారణం. ఒక అసాధారణ సంఘటనను జనరలైజ్ చేసి సాధారణ శైలిలో తెలియజేస్తారు. తుర్కియే విషయంలోనూ చాలా స్పష్టంగా ఇలాగే జరిగింది. కమాల్ అతా తుర్క్ మతానికి వ్యతిరేకంగా అత్యుత్సాహంతో కొన్ని మాటలు అన్నాడు, తదనుగుణంగా కొన్ని చర్యలు కూడా చేపట్టాడు. కానీ ఈ చర్యల పరిణామం ఆచరణాత్మకంగా చాలా పరిమితంగా ఉండింది. బహుశా ఇలాగే జరిగి ఉండవచ్చు.

వర్షాలు స్థాపితమైన కమ్యూనిస్టు ఎంపైర్ దీనికి మంచి ఉదాహరణ. మత వ్యతిరేక భావజాలం రిత్యా, అక్కడి కమ్యూనిస్టు ఎంపైర్లో మతాన్ని పూర్తిగా నిర్మూలించే ప్రయత్నం జరిగింది. కానీ 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం అయ్యాక అకస్మాత్తుగా అక్కడ మతం మళ్లీ ఊపిరి పోసుకుంది. దాని కారణం ఏమిటంటే, ప్రభుత్వం మత వ్యతిరేక చర్యలు చేపట్టినప్పటికినీ, పైకి మతం మాయమైపోయినట్టు కనిపించినా, అండర్ గ్రౌండ్ లో అప్పటికీ ఉనికిలోనే ఉంది. తుర్కియే లోను ఇదే సంఘటన జరిగింది. అతా తుర్క్ పాలనలో ప్రభుత్వ చర్యల ద్వారా పైకి మతం ఎంతో కొంత స్థాయిలో ప్రభావ రహితం అయిపోయినప్పటికీ, అతని మరణానంతరం నెమ్మదిగా పూర్తిగా సజీవమైంది. నేడు కమాలిజం కొన్ని పుస్తకాల్లో మాత్రమే కానవస్తుంది. కానీ స్వయంగా తురికిలో దీనికి ఉనికి లేదు.

అసలుకి జరిగింది ఏమిటంటే, సంఘటనలను రిపోర్ట్ చేసే విషయంలో ప్రతిసారి మనిషి స్వభావం ఏదో ఒకవైపు మొగ్గి ఉంటుంది. జనాలలో అనాదిగా వస్తున్నా ఒక ప్రాచీన అలవాటు ఏమిటంటే, ఏదైనా మంచి విషయం ఉంటే దానిని రిపోర్ట్ చేయరు, కానీ ఒకవేళ ఆ పైకి ఏ కాస్త చెడుగా కాన వచ్చినా ఆ విషయాన్ని వెంటనే రిపోర్ట్ చేస్తారు. దానికి మరింత మసాలాలు జోడించి ప్రతిచోట చర్చలు జరుగుతాయి. టర్కీ వ్యవహారంలోనూ ఇదే జరిగింది. దురదృష్టవశాత్తు టర్కీ, అతా తుర్క్ చేపట్టిన విధానాల కంటే అధికంగా ప్రజల్లో ఉన్న తప్పుడు స్వభావానికే ఎక్కువగా బలైపోయింది. ప్రాచీన టర్కీ చెడ్డ పేరు మూటగట్టుకోవడానికి అత్యధికులలో ఉండే ఈ వైఖరినే ప్రధాన కారణం. అంతేగాని అతా తుర్క్ చేపట్టిన చర్యలు కాదు.

ఉదాహరణకు ఖిలాఫత్ కాలంలో తుర్కీ భాష అరబిలిపిలో రాయటం జరిగేది. అతా

తుర్క్ ఒక చట్టం చేసి, తుర్కీ భాషను రోమన్ లిపిలో రాయడం తప్పనిసరి చేశాడు. ఈ విషయం ఎంతో భయానకంగా రిపోర్ట్ చేయడం జరిగిందో, వాస్తవంలో అది అంత భయానక విషయం కాదు. అసలు విషయం ఏమిటంటే, తుర్కీ భాషా ప్రాచీన కాలంలో ఒక అర్మేనియన్ లిపి (armenian script) లో రాయబడేది. దాని పేరు ఓర్కన్ (Orkon). క్రీస్తుశకం తొమ్మిదవ శతాబ్దం వరకు ఇదే అన్ యూనియన్ లిపి కొనసాగింది. దీని తర్వాత ఇస్లాం వ్యాప్తి అరబ్బుల సమ్మేళనం ఫలితంగా తురికిలో అరబిక్ లిపి మెలమెల్లగా ప్రాచుర్యం పొందింది.

తదనంతరం తుర్కియేలో ఇస్లాం వ్యాప్తి చెంది, అరబ్బులు పై చేయి సాధించక, ఇంటరాక్షన్ పరిణామంగా తుర్కీ భాషా క్రమక్రమంగా అరబిక్ లిపిలో రాయడం జరిగింది. ఆ విధంగా మొదటిసారిగా తురికి భాషకు ఉన్న లిపి మారడం అన్న సంఘటన జరిగింది. దాని తర్వాత 20వ శతాబ్దం తొలి పావు దశలో తుర్కీ భాషను రోమన్ లిపిలో రాయాల్సిందిగా ఆదేశించాడు. ఆ విధంగా తుర్కీ భాష లిపి మరోసారి మారింది. ఈ సంఘటన కూడా యాదృచ్ఛికంగా జరగలేదు. అసలు విషయం ఏమిటంటే ఏ విధంగానైతే ఇదివరకు అరబ్బుల సమ్మేళనం వల్ల తుర్కీ భాషలో అరబీలిపి ప్రాచుర్యం పొందిందో, అదేవిధంగా తర్వాతి కాలంలో యూరోప్ సమ్మేళనంతో ఏర్పడిన పరిస్థితుల కారణంగా అతా తుర్క్ , తుర్కీ లిపిని రోమన్ లిపి లోకి మార్చవలసి వచ్చింది. ఈ నేపథ్యాన్ని పరిగణించి చూసినట్లయితే లిపి వ్యవహారం అంత తీవ్రమైనదిగా కనిపించదు.

ఈ క్రమంలో రెండో విషయం ఏమిటంటే లిపి మారడం అనేది కాలానుగుణమైన అంశంగా మారింది. టర్కీ పాక్షికంగా యూరోప్లో ఒక భాగమైంది. యూరోపు లోని భాషలన్నీ రోమన్ లిపిలో రాయబడతాయి. ఇలాంటి పరిస్థితులలో తుర్కీ భాష కూడా తన పొరుగు దేశాల లిపిలో రాయబడటం ఎంతో సహజమైన విషయం.

20వ శతాబ్దం తొలి పావు దశలోతుర్కీ భాష లిపి మార్చబడినప్పుడు అదొక రాడికల్ సంఘటనగా కనిపించింది. కానీ, ఆ తర్వాతి సంఘటనలు అదొక దూరదృష్టితో చేసిన నిర్ణయం అని నిరూపించాయి. తర్వాతి కాలంలో వెంటనే కంప్యూటర్ యుగం వచ్చేసింది. కంప్యూటర్ భాష ఇంగ్లీషనీ, దాని లిపి రోమన్ లో ఉంటుందని తెలుసింది. తుర్కీ భాష దాని రోమన్ లిపి ఆధారంగా చాలా త్వరగా కంప్యూటర్ యుగంలో ప్రవేశించింది. అక్కడ

అన్ని రకాల విద్యాశాఖలు ఎంతో వేగంగా కంప్యూటరైజేషన్ (computerisation) అయిపోయాయి. కానీ ఇతర ముస్లిం దేశాల భాషలైన ఉర్దూ, అరబి, ఫార్సీలు ఈ వ్యవహారంలో తుర్కీ భాషతో పోలిస్తే చాలా వెనుకబడి ఉన్నాయి. ఉదాహరణకు తుర్కీ భాషల్లో జమన్ (zaman) అనే ఒక దినపత్రిక వెలువడుతుంది. దాని పాత్రికేయ హెూదా, ఐరోపాలోని ఏ ప్రామాణిక పత్రికకైనా తీసిపోదు. ఈ విధమైన ప్రామాణిక పత్రిక ఏ ఇతర ముస్లిం దేశంలోనూ నేటికీ కనిపించదు. ఈ ఉదాహరణ పరిగణలోకి తీసుకొని మిగతా అంశాల గురించి అంచనా వేయవచ్చు.

## 3. ఒక సూచనాత్మక ఉదాహరణ

అరబ్బు వాసులకు, సిరియాకు నడుమ ప్రాచీన కాలం నుండి సంబంధాలు ఉన్నాయి. సిరియా ప్రాంతం గుండా ప్రయాణించి టర్కీ చేరుకోవడం చాలా సులభం. ఈ రెండిటి నడుమ దూరం అయిదు వందల మైళ్ళ కంటే తక్కువే. కాబట్టి ప్రవక్త సహచర్ల బృందం ఏడవ శతాబ్దంలో సిరియా గుండ ప్రయాణించి టర్కీ చేరుకోవడం మొదలుపెట్టింది. ఈ రాకపోకల నడుమ టర్కీలో ఇస్లాం ఎంతలా వ్యాపించిందంటే, టర్కీలోని మెజారిటీ పౌరులు ఇస్లాం స్వీకరించారు.

కానీ ప్రకృతి నియమాల ప్రకారం తర్వాతి కాలంలో పతనం మొదలైంది. 19వ శతాబ్దపు చివరలో టర్కీ ముస్లింల పతనం చరమ స్థాయికి చేరుకుంది. ఆ కాలంలో టర్కీ పండితుల పరిస్థితి ఎలా ఉండిందనే విషయం ఒక సూచనాత్మక ఉదాహరణ ద్వారా తెలుస్తున్నది. ఖలీఫా ద్వితీయ అబ్దుల్ హమీద్ పరిపాలన 1876 నుండి 1909 వరకు సాగింది. అతను టర్కీలో సంస్కరణలు (reformations) తీసుకువచ్చే ప్రయత్నం చేశాడు. అతను విద్యాసంస్కరణలు అమలు చేశాడు. అయితే, అనవాయితీ మనస్తత్వం కారణంగా రాజ్యంలోని ప్రజలు ఆయనను తీవ్రంగా వ్యతిరేకించారు. చివరికి ఆయన్ని గద్దె దించారు.

ప్రాచీన కాలంలో టర్కీ నౌక దళం ప్రసిద్ధి చెందినది. కానీ 18వ శతాబ్దంలో యూరోప్లో ఆవిరి శక్తి (steam power) ఆవిష్కృతమయ్యాక నౌకలు స్టీమ్ ఇంజన్ ద్వారా నడిచే కాలం వచ్చింది. అప్పుడు టర్కీ ఈ రంగంలో చాలా వెనుకబడిపోయింది. ఆ సమయంలో అక్కడ ధార్మిక రంగంలో మేధో క్షీణతగా ఎంతగా ఉండిందంటే, ఈ కొత్త తరహా స్టీమ్ పవర్ నౌకలను

కొనుగోలు చేయడం, వినియోగించడం కూడా మత వ్యతిరేక చర్యగా పరిగణించబడింది.

స్టీమ్ పవర్ ద్వారా నడిచే నౌకాదలాన్ని తయారు చేసిన మొదటి వ్యక్తి సుల్తాన్ రెండవ అబ్దుల్ హమీద్ (మరణం 1918). స్టీమ్ పవర్ నౌకలు తయారైనప్పుడు, అప్పటి మత పండితులు దానిని వినియోగించడం కంటే ముందు పూర్తి బుఖారి గ్రంధాన్ని పఠించే రివాజు (ఖత్మే బుఖారి రివాజు)ను తప్పక పాటించాలని పట్టుబట్టారని చెప్పబడుతుంది. ఈ రివాజును పూర్తి చేయకుండా నౌకలను సముద్రంలో ప్రవేశపెట్టడం వారి దృష్టిలో ఎంతో ప్రమాదకరమైన విషయం. ఆ పండితుల మంకుపట్టు అత్యధికమైనప్పుడు ఆ కాలపు మేధావైన జమీల్ సిద్ధికి అజ్హావీ (మరణం 1936) "నేటి కాలపు నౌక దళం "బుఖార"( స్టీమ్ పవర్) ద్వారా నడుస్తుందే గానీ, బుఖారీ ద్వారా కాదు" అని విశ్లేషించారు.

నిజానికి ఇదంతా కేవలం మేదోక్షీణత ద్వారా వచ్చిన సమస్య. అంతేగాని అది దైవ ధర్మానికి చెందిన విషయం కాదు. ఈ వ్యవహారం పట్ల ఇస్లాం వైఖరి ఏమిటన్నది సహి ముస్లిం గ్రంథంలోని ఒక హదీసు ద్వారా తెలుస్తుంది. మదీనాలో పరాగ సంపర్కం గురించిన సమస్య ఏర్పడింది. అప్పుడు ఇస్లాం ప్రవక్త ఒక నియమాన్ని ఈ క్రింది మాటలలో తెలియజేశారు.

"మీరు మీ ప్రాపంచిక విషయాలను చాలా బాగా ఎరుగుదురు" (సహీహ్ ముస్లిం: 2363)

పరాగ సంపర్కం లేదా పాలినేషన్ (pollination) వ్యవహారం ఒక సెక్యులర్ రంగానికి చెందినది. అదేవిధంగా ఇతర టెక్నాలజీ లేదా సైన్స్ ఆవిష్కరణలు కూడా సెక్యులర్ రంగానికి చెందిన అంశాలు. ఇలాంటి విషయాలలో శాస్త్రీయ పరిశోధనలు పరిగణలోకి తీసుకోబడతాయి. వాటిని మత విశ్వాసాలతో ముడిపెట్టి ఫత్వాలు ఇవ్వడం సరైనది కాదు.

వాస్తవానికి కమాల్ అతా తుర్క్ చేపట్టిన సంస్కరణలన్ని క్షీణించిన ముస్లిం సంస్కృతికి వ్యతిరేకంగా తీసుకున్నవే. అసలు విషయం ఏమిటంటే టర్కీని ప్రాచీన ఆనవాయితీ దశ నుండి తీసి ఆధునిక శాస్త్రీయ శకంలోకి పంపడం కోసమే ఇలా చేయాల్సి వచ్చింది. అతా తుర్క్ చర్యలను వాటిని రుద్దిన అతివాద ప్రక్రియల ఆధారంగా చూడకూడదు. వాటిని

వాటి పరిణామాల (results) ఆధారంగా చూడటం అవసరం. కమాలిజం (kemalism) పరిణామంగా టర్కీలో ఒక నూతన మేలుకొలుపు వచ్చిందన్నడంలో ఎటువంటి సంశయం లేదు. దాని తర్వాత టర్కీలో ఒక నూతన శకం మొదలైంది. ప్రస్తుతం ఉన్న 58 ముస్లిం దేశాలలో టర్కి మాత్రమే ప్రత్యేకమైన దేశమని చెప్పడం సరైనదే. మిగతా ముస్లిం రాజ్యాలన్నీ దాదాపుగా ప్రాచీన యుగంలోనే జీవిస్తున్నాయి. ఆధునిక యుగపు ప్రపంచ పటంలో అన్ని విధాల అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిచిన ఏకైక ముస్లిం దేశం టర్కీనే.

ఈ తేడాను మరి కాస్త విస్పష్టం చేయడం కోసం మరో తులనాత్మక ఉదాహరణను ఇక్కడ నమోదు చేయడం జరిగింది. జూన్ 2011లో నేను అమెరికాకు ప్రయాణం చేశాను. ఈ ప్రయాణంలో నాకు అమెరికాలోని ఒక పట్టణంలోని ముస్లిం సెంటర్లో ప్రసంగించే అవకాశం దొరికింది. ఆ ఇజ్తెమా (ధార్మిక సమావేశం) లో ముస్లింలు చాలా పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. వారంతా పాకిస్తాన్ నుండి అమెరికాకు వచ్చి స్థిరపడిన వారు. నేను నా ప్రసంగ సమయంలో అబుబకర్ సిద్ధిక్ కు చెందిన ఒక సంఘటనను తెలిపాను. ఆ సంఘటనను ప్రసంగిస్తూ నేను ఆయన చెప్పిన ఒక మాటను నా ప్రసంగంలో చెప్పాను.

**“ఎవరైనా మొహమ్మద్ను పూజిస్తుంటే, మొహమ్మద్ చనిపోయారు (అని తెలుసుకోండి). ఎవరైనా అల్లాహ్ను పూజిస్తుంటే, అల్లాహ్ సజీవంగా ఉన్నాడు (అని తెలుసుకోండి). ఆయనకు మరణం సంభవించదు.” -ఇబ్నె మాజా: 1329**

కొంతమంది ముస్లింలు నా ఈ మాటను విని గట్టిగా అరవటం మొదలుపెట్టారు. వారు చేసిన హంగామ కారణంగా ఇజ్తెమాను అర్ధాంతరంగా ముగించాల్సి వచ్చింది. ఒక యువకుడు స్టేజి మీదకు వచ్చి నీవు పలుమార్లు మా ప్రవక్త పేరు తీసుకున్నావు గాని ఒకసారి కూడా సల్లల్లాహు అలైహి వసల్లం అనలేదు అని కోపగించుకున్నాడు.

You sighted our profit by name several times,

but you never said sallallahu alaihi wasallam.

ఇప్పుడు ఇంకో భిన్నమైన ఉదాహరణను చూడండి. ఇలాంటిదే మరో సంఘటన టర్కీలోనే ఒక ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్లో జరిగింది. మే 5, 2012 నా టర్కీలోని గాజియన్ టెప్ నగరంలో

జరిగింది. నేను నా ప్రసంగంలో ప్రాముఖ్యతను తెలియజేస్తూ “ప్రవక్త సహచరులలో నుంచి అనేకులు సందేశ కార్య నిమిత్తం తుర్కియేకి వచ్చారు. వారి సమాధులు నేటికీ ఇక్కడ ఉన్నాయి. ఈ సహాబాలు వర్తమాన పరిభాషలో ప్రవక్త మహమ్మద్ అనుచర సమాజాన్ని పిలిచి ఇలా అంటున్నారు.

O Ummat-e-Muhammed, where are you? Rise and complete

the prophetic mission by doing dawah work in the present world.

నేను ఈ మాటను పలుమార్లు పునరావృతం చేశాను. ప్రసంగ సమయంలో ఎన్నోసార్లు దైవప్రవక్త పేరు తీసుకున్నాను. కానీ అక్కడ జరిగిందేమిటంటే, జనాలు నా ఈ మాటను విని రోధించసాగారు. ఇజ్తెమా తర్వాత చాలామంది నాతో కలిసి ఇలా అన్నారు. “మీరు మమ్మల్ని మేల్కొలిపారు. మేము విస్మరించిన పాఠాన్ని మీరు మళ్ళీ మాకు గుర్తు చేశారు. వగైరా... అంతేగాని నేను ప్రవక్త పేరు తీసుకున్నప్పుడు సల్లల్లాహు అలైహి వసల్లం అనలేదని ఒక్కరు కూడా ఆక్షేపణ వ్యక్తం చేయలేదు.

## 4. టర్కీ నూతన పాత్ర

క్రీస్తు శకం ఏడవ శతాబ్దంలో టర్కీలో ఇస్లాం ప్రవేశించింది. ఇక్కడ ఇస్లాంకు ఎంతో పురోగతి లభించింది. ఆ పురోగతి ఎంతలా ఉందంటే, అక్కడ ఉస్మానియా ఖిలాఫత్ పేరుతో క్రీస్తు శకం 13వ శతాబ్దంలో ఒక ముస్లిం ఎంపైర్ స్థాపితమైంది. ఉస్మాని సామ్రాజ్యం అటు టర్కీ కిను, ఇటు ఇతర ముస్లిం ప్రపంచం కోసమును చాలా పెద్ద సానుకూల పాత్రను పోషించింది. ఆ కాలంలో ఇస్లాం పురోగతి కోసం రాజకీయ మౌలిక సదుపాయాలు (political infrastructure) అవసరమయ్యాయి. ఉస్మాని ఖిలాఫత్ లేదా ఉస్మాని సామ్రాజ్యాన్ని అల్లాహ్ ఈ మహోన్నత కార్యానికి మార్గమయ్యేలా చేశాడు. ఈ పరంపర ఎన్నో శతాబ్దాల పాటు కొనసాగింది.

ఈ రాజకీయ పునాది లేకుండా గత శతాబ్దాల్లో ఇస్లాం సందేశ కార్యానికి స్థిరత్వం సాధ్యమయ్యేది కాదు. 19వ శతాబ్దపు చివరలో ప్రాకృతిక నియమాల ప్రకారం ఈ వ్యవస్థలో క్షీణత, అధోగతుల దశ వచ్చేసింది. ఆ దశ ఎంత తీవ్రంగా ఉండిందంటే అది దాని మునుపటి

స్థితిలో స్థిరంగా ఉండటం కష్టతరం అయింది. ఆ సమయంలో కెమాల్ అతా తుర్క్ తూర్పు ఒక పాత్రను పోషించాడు.

తన 18 ఏళ్ల పరిపాలనలో అతా తుర్క్ చేపట్టిన చర్యలను టర్కీ చరిత్రలో కమాలిజం అనడం జరుగుతుంది. నా జ్ఞాన పరిధిని బట్టి కమాల్ అతా తుర్క్ మత వ్యతిరేకి కాదు. వాస్తవానికి ఆయన అప్పటి తుర్కీ మత పండితులు ప్రాతినిధ్యం వహిస్తున్న మత కట్టడానికి వ్యతిరేకి. అతా తుర్క్  గురించి ఎన్సైక్లో పీడియా వ్యాసకర్త (%వీవ్వ ఎబఅఘ్ఖుఎ%) చాలా సరిగ్గా రాసాడు.

> Atatürk was not an outright atheist but a deist who believed in a rational theology, denying the absolute truth of revealed religions. For tactical reasons, at the beginning of his political career, he recognized Islam as the latest and most perfect of all religion; this declaration, however, equated Islam with the natural religion he fancied. (Kemalism, The Oxford Encyclopedia of the Modern Islamic world, Vol. 2, page. 411)

కమాల్ అతాతుర్కు పోషించిన విప్లవాత్మక పాత్ర గురించి సానుకూల విశ్లేషణ చేసినట్లయితే, దాని తర్వాత టర్కీలో వ్యక్తిగత సామ్రాజ్యానికి బదులుగా ప్రజాస్వామ్య (democracy) యుగం ప్రారంభమైందని చెప్పవచ్చు. ప్రాచీన ధార్మిక విద్య స్థానంలో సెక్యులర్ విద్యా ప్రజాదరణ పొందింది. తూర్పు సంస్కృతి స్థానంలో పాశ్చాత్య సంస్కృతి చోటుచేసుకుంది. ఆనవాయితీగా వస్తున్న వ్యవస్థ స్థానంలో ప్రతి చోట మోడ్రన్ విధానాలు ఆదరణ పొందాయి. వగైరా...

అతాతుర్క్ చేపట్టిన ఆపరేషన్ తర్వాత టర్కీలో తెరుచుకున్న అధునాతన అవకాశాల పరిణామంగా సయీద్ నూర్సి (మరణం 1960) వంటి సంస్కర్తలు (reformers) జన్మించారు. వారంత టర్కీలో ఎంతో విలువైన పని చేశారు. వారు రాజకీయేతర విధానంలో సమాజ నిర్మాణం కోసం అసాధారణమైన కృషి చేశారు. వారు టర్కీలో ప్రాచీన పొలిటికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (political infrastructure) స్థానంలో పెద్ద ఎత్తున ఒక నూతన సోషల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్

(social infrastructure) స్థాపించారు. తద్వారా తదుపరి దశలో జరిగే పనికి బలమైన పునాది పడింది.

21వ శతాబ్దం తొలి పావు దశలో, టర్కీలో మరో దశ పని చేసే సమయం వచ్చేసింది. అల్లాహ్ వైపు పిలిచే ప్రక్రియే ఆ దశ. ఈ సందేశ కార్య నిర్వాహణ వాస్తవానికి టర్కీలో సహాబాలు (ముహమ్మద్ సహచరులు), తాబయీన్ల ద్వారా (సహబాల సహచరులు) రుషీశ్వరుడైన ముహమ్మద్ ఆదేశానుసరణలో ప్రారంభమై, దశలవారీగా అంతమైపోయిన పనిని పరిపూర్ణం చేయడమే. సహబాలు, తాబయీన్లు చేపట్టిన దావతి మిషన్ ను మళ్లీ సజీవం చేసే సమయం ఆసన్నమైంది. టర్కీలో సామాజిక, నాగరికతల అనుగుణంగా స్థాపితమైన పునాదిని సంపూర్తిగా వినియోగిస్తూ ఇస్లామీయ ఋషిశ్వరుడైన ముహమ్మద్ చేపట్టిన మిషన్ను పరిపూర్ణం చేసే ఘడియ విచ్చేసింది.

## 5. కరవాల యుగం ముగింపు

తుర్కియేలో ఉస్మాని ఖిలాఫత్ (Ottoman Empire) క్రీ.శ. 1299లో స్థాపితమై 1924 లో ఆచరణాత్మకంగా ముగిసిపోయింది. కమాల్ అతాతుర్క్ వాస్తవానికి ఉస్మాని సామ్రాజ్యాన్ని అంతమొందించలేదు. ఆయన కేవలం దాని ముగింపు గురించి ప్రకటన మాత్రమే చేశారు. ఖిలాఫత్ కాలంలో ప్రబలిన రాజకీయ కల్చర్ స్వభావం ఏమిటన్నది ఒక సంఘటన ద్వారా అంచనా వేయవచ్చు. అదేమిటంటే, సుల్తాన్ ముహమ్మద్ ఫాతేహ్ (మరణం 1481) కాలం నుండి ఏ సుల్తానైనా గద్దెనిక్కినప్పుడు ''జామియా అయ్యూబ్ (రుషిశ్వరుని సహచరుడైన అబూ అయ్యూబ్ అన్సారీ సమాధి)'' వద్ద అతని పట్టాభిషేక కార్యక్రమం నిర్వహించబడేది. ఆ కార్యక్రమంలో అప్పటి షేకుల్ ఇస్లాం (ఇస్తాంబుల్ కి చెందిన ప్రధాన ముఫ్తీ) ద్వారా ఉస్మాని వంశ వ్యవస్థాపకుడైన సుల్తాన్ ఉస్మాన్ ఖాన్ (మరణం 1326) కు చెందిన చారిత్రక కరవాలం అతడి నడుముకి కట్టడం జరిగేది. ఈ ప్రత్యేక క్రతువు సుల్తాన్ పట్టాభిషేకంలో తప్పనిసరిభాగం.

ఖిలాఫత్ కాలంలోని ఈ విలాసవంతమైన ఆచారం ద్వారా ఆ కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న కరవాల ఆధారిత సంస్కృతియే టర్కీలోను ప్రబలంగా ఉందని అంచనా వేయవచ్చు. ఈ కల్చర్ గురించి ఒక ప్రాచీన ఫార్సీ కవితలో ఈ విధంగా సూచించడం జరిగింది.

"కత్తి పట్టిన వాడి పేరున్న నాణెమే

ప్రపంచంలో చలామణి అవుతుంది"

19వ శతాబ్దపు రెండవ భాగంలో కాలానుగుణంగా వచ్చిన మార్పుల ఫలితంగా కత్తికి ఉన్న సాంప్రదాయక శక్తి పోయిందని స్పష్టం అయ్యింది. దాని స్థానాన్ని నేడు జ్ఞానం (సైన్స్) తీసుకుంది. అందుచేత ఇప్పుడు పైన పేర్కొన్న పార్సీ కవితను ఒక సవరణతో ఈ క్రింది విధంగా చదువుకోవచ్చు.

"ఎవరైతే శాస్త్రీయ రంగంలో పురోగమిస్తాడో

అతని పెత్తనమే ప్రపంచం పై నడుస్తుంది."

కమాల్ అతా తుర్క్ అధికారం చేజిక్కించుకున్న తర్వాత టర్కీలో ఆయన చేసినదంతా తన ప్రాక్టికల్ టార్గెట్ రీత్యా ఇదే. అంటే, టర్కీని కరవాల యుగం నుండి తీసి సైన్సు యుగంలో ప్రవేశపెట్టడం. కెమాల్ అతా తుర్క్ తన ఐడియాలజిని స్వయంగా తన మాటలలో ఈ క్రింది విధంగా వ్యక్తపరిచాడు.

Science is the most reliable guide in life (EB. 2/257)

నేడు టర్కీని సందర్శించే వారెవరైనా, ప్రాచీన టర్కీ నిర్మాణం కరవాలం ద్వారా జరిగిందని, ఆధునిక టర్కీ నిర్మాణం సైన్స్ ద్వారా జరుగుతుంది అన్న విషయం గమనిస్తారు. ఆధునిక తుర్కియే లోని ప్రతి రంగంలో శాస్త్రీయ అభివృద్ధి ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది.

దీని మరో ఉదాహరణ ఏమిటంటే, ప్రాచీన కాలంలో ఆర్థిక వ్యవస్థ వ్యవసాయంపై ఆధారపడి ఉండేది. ఆధునిక కాలంలో ఆర్థిక వ్యవస్థ పరిశ్రమలపై ఆధారపడి ఉంది. ఆధునిక టర్కీ ఈ రహస్యాన్ని అర్థం చేసుకుంది. ప్రతి పారిశ్రామిక రంగంలో దేశాన్ని అభివృద్ధి పరిచే ప్రయత్నం చేయబడింది. అరబ్ దేశాల సమృద్ధి పూర్తిగా సహజ చమురు పై ఆధారపడి ఉంది. తుర్కియే కూడా సంపన్న దేశమే. కానీ దాని సమృద్ధి అరబ్ దేశాల కంటే భిన్నంగా పారిశ్రామిక కార్యకలాపాలపై ఆధారపడి ఉంటుంది. అంతేగాని సహజ చమురు వనరులపై కాదు. ఎందుకంటే చమురు వంటి వనరు అక్కడ లేనేలేదు. సైన్స్, ఆధునిక విద్య లేకుండా

ఈ రకమైన పురోగతి అసంభవం.

## 6. తుర్కియేకు ఉన్న ప్లస్ పాయింట్

తుర్కీయేలో ముస్తఫా కమాల్ పాషా అతా తుర్క్ 18 సంవత్సరాలు (1920 - 1938) పాటు అధికారం అతని చేతుల్లో ఉండింది. ఈ కాలంలో అతడు చేసిన రాడికల్ పనిని కెమాలిజం (kemalism) అనడం జరుగుతుంది. కమాలిజంను ఆబ్జెక్టివ్ స్టడీ (objective study) చేసినట్లయితే అది దాని వాస్తవ రూపంలో ఒక దైవిక బుల్డోజర్ (devine bull-dozer) స్థాయిని కలిగి ఉంది అని తెలుస్తుంది. దాని ద్వారా ముస్లింల పతనమై కుళ్ళిన సంస్కృతిని కూల్చేశాడు. ఎందుకంటే దాని స్థానంలో ఒక కొత్త కట్టడం నిర్మించాలని అలా చేశాడు. ఈ కమాలిజంకు చెందిన ఈ వ్యవహారాన్ని ప్రఖ్యాత సూఫీ కవి జలాలుద్దీన్ రూమీ రాసిన ఈ కవితను ప్రతిబింబిస్తుంది.

"ఏ కొత్త భవంతిని నిర్మించాలన్న ముందుగా
పాత భవంతిని కూల్చాల్సి ఉంటుంది."

'ఇస్లాం అసలు నమూనా అల్లాహ్ వైపు పిలిచే సందేశ కార్యం'పై ఆధారపడి ఉంది. రుషీశ్వరుడైన ముహమ్మద్, ఆయన సహచరుల కాలాలలో ఇదే ఇస్లాంకు నమూనా. కానీ తర్వాత క్రమక్రమంగా దానిలో క్షీణత వచ్చింది. సహబాల నమూనాకు బదులుగా మరో సమాంతర (parallel) నమూనా స్థాపితమైంది. అదే రాజకీయ నమూనా, ఫికావేత్తల నమూనా. ఈ పొలిటికల్ మోడల్ పరిణామంగా ఇతర జాతులు ముస్లింలకు సందేశ కార్య అంశం అవ్వలేదు. బదులుగా అవి రాజకీయ, పరిపాలన అంశాలుగా మిగిలాయి. ఇదేవిధంగా, ఫికావేత్తల నమూనా పరిణామంగా ఇస్లాం ఒక స్పిరిట్ గా అల్లాహ్ తో సంబంధం అనే అంశంగా కాక, అది బాహ్య రూపంలో ఒక సాంకేతిక చర్చల అంశంగా మాత్రమే మిగిలిపోయింది. ఈ రెండు నమూనాలు అల్లాహ్ అభీష్టానికి వ్యతిరేకంగా ఉన్నాయి. అందుకోసమే అల్లాహ్ వాటిని నిర్దయగా కూల్చివేయాల్సి వచ్చింది. 20వ శతాబ్దం తొలి పావు దశలోఅతా తుర్క్ చేసిన పని ఇదే. దాన్ని వాస్తవ రూపంలో అది ఒక ప్రాకృతిక బుల్డోజరు. అంతేగాని కమాల్ అతాతుర్క్ కు చెందిన బుల్డోజర్ కాదు.

## 7. ప్రవక్త ప్రవచనం

ఒక ఉల్లేఖనం ప్రకారం ఇస్లామీయ ఋషిశ్వరుడైన మొహమ్మద్ ఈ విధంగా సెలవిచ్చారు.

"నిస్సందేహంగా అల్లాహ్, ఒక ఫాజిర్ (ధర్మ రహిత వ్యక్తి) ద్వారా ఈ ధర్మానికి మద్దతును కల్పిస్తాడు." -సహీహ్ బుఖారి :3062

ఈ హదీసులో ఫాజిర్ (ధర్మ రహిత వ్యక్తి) అంటే నేటి కాలపు సెక్యులర్ వ్యక్తే. దీని అర్థం ఏమిటంటే, ధార్మిక విద్య, ధార్మిక అన్వయంకు సంబంధించినంత వరకు దానిని కేవలం నిజాయితీపరులైన విశ్వాసులు మాత్రమే నిర్వర్తించగలరు. కానీ, విస్తృత కోణంలో ధర్మానికి మరో అవసరం ఉంది. అదే ధర్మానికి మద్దతు ఇవ్వడం. ఈ మద్దతు ఇచ్చే రోల్ (supporting role) ను ఏ వ్యక్తి అయినా నిర్వర్తించగలడు. అది సెక్యులర్ వ్యక్తి లేదా సెక్యులర్ వ్యవస్థ గాని ఆ పని చేయగలడు. మహమ్మద్ ప్రవక్త చేసిన హిజ్రత్ (మక్కా నుండి మదీనాకు వలస పోవడం) సమయంలో అబ్దుల్లా బిన్ ఆర్కత్ ప్రయాణ మార్గ నిర్దేశి పాత్ర (సీరత్ ఇబ్నె హిషాం భాగం: 1, పే. నెం 485) కూడా ఇదే విధమైన ఒక మద్దతు ఇచ్చే పాత్ర స్థాయిని కలిగి ఉంది.

ఒకవేళ కమాల్ అతా తుర్క్ కేవలం లౌకిక వ్యక్తే అని, అతను మతావలంబికుడు కాదని, అతని మిషన్ కూడా మతపరమైనది కాదని అనుకున్నప్పటికీ పైన పేర్కొన్న హదీసు ప్రకారం ఇస్లాం లేదా ముస్లింల పట్ల కమాల్ అతాతుర్క్ మద్దతు పాత్ర (supporting role) ఒక నిరాకరించరాని వాస్తవం అన్నది కూడా ఒప్పుకొని తీరాలి.

## 8. రాజకీయ నమూనా వల్ల నష్టం

తుర్కియేలో ఎక్కడి ఇస్లామీ ఖిలాఫత్ ఉండేది? అది వాస్తవానికి ఇస్లాం పేరుమీద సాగిన వంశ పారంపర్య రాచరికం. కానీ, అది ఇస్లాం టైటిల్ పొందడం ద్వారా పూర్తి ప్రపంచ ముస్లింలకు రాజకీయ నమూనాగా మారింది. ప్రతి చోటా ముస్లింలు ఇలాంటి మోడల్ ని స్థాపించడం కోసం రాజకీయ జెండాను ఎత్తారు. ఈ మార్గంలో ధన ప్రాణాలను త్యజించడాన్ని వారు పరలోక సాఫల్యంగా భావించారు.

తుర్కియే లోని ముస్లిం ఖిలాఫత్ 1924లో అంతమైపోయింది. కానీ ప్రపంచంలోని

ముస్లిం పండితులందరూ దానిని శత్రువుల పన్నాగంగా నిర్ణయించి, దానికి వ్యతిరేకంగా ఫిర్యాదులు చేయడం, నిరసనలు తెలపడంలో నిమగ్నమయ్యారు. ఖిలాఫత్ రద్దవటం వాస్తవానికి ఒక దైవిక ఆపరేషన్ అనే రహస్యాన్ని ఎవరూ అర్థం చేసుకోలేదు. ముస్లింలలో ఉన్న ప్రాచీన రాజకీయ మనస్తత్వం అంతమైపోయి, వారిలో తాజా సందేశం మనస్తత్వం జన్మించాలని ఉద్దేశంతో ఈ ఆపరేషన్ జరిగింది. అయితే, ముస్లిం నిర్దేశకుల ప్రతికూల ప్రతిచర్యల ద్వారా 1924 తర్వాత కూడా ముస్లింలలో ప్రాచీన రాజకీయ మనస్తత్వం అంతమవ్వలేదు. ముస్లింలలో తప్పక జరగాల్సిన రాజకీయా పునరాలోచన (rethinking) ప్రాసెస్ జరగలేదు.

బోస్నియా హెర్జెగోవినా (Bosnia Hercegovina) దీనికి ఒక మంచి ఉదాహరణ. బోస్నియా యూరోప్ నడిబొడ్డున ఉంది. అది ప్రాచీన కాలంలో ఉస్మాని ఖిలాఫత్లో ఒక భాగం. హెర్జెగోవినా యుగస్లేవియా (Yugoslavia) లోని ఒక ప్రావిన్స్. అందులో ముస్లింల జనసంఖ్య 45 శాతాన్ని మించి ఉంది. బోస్నియాలో డిసెంబర్ 1991లో ప్రాంతీయ ఎన్నికలు జరిగాయి. ఆ ఎలక్షన్ల తర్వాత అక్కడ అలీజా ఇజ్జత్ బెగోవిచ్ (Alija izetbegovich) అనే ఒక ముస్లిం లీడర్ కు చీఫ్ మినిస్టర్ హోదా దొరికింది.

బోస్నియాలో సందేశాత్మక, విద్యాపరమైన కృషి చేసేందుకు ఇజ్జత్ బెగోవిచ్ (మరణం 2003) కు అవకాశం ఉండింది. కానీ తన రాజకీయ మైండ్ సెట్ ఆధారంగా ఆయన ఒక భయంకరమైన అవివేక నిర్ణయం తీసుకున్నారు. అదేమిటంటే, ఆయన బోస్నియాను ఒక స్వతంత్ర ముస్లిం రాజ్యాం (independent Muslim state) గా డిక్లేర్ చేశారు. యుగోస్లేవియా కేంద్ర ప్రభుత్వం అతని ఈ ప్రకటనను తిరుగుబాటుగా పరిగణించి, బోస్నియాకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం కఠినమైన సైనిక చర్య తీసుకుంది. బెగోవిచ్ చేసిన ఈ ప్రకటన ద్వారా బోస్నియాకు చెందిన ముస్లింలకు వినాశనం తప్ప మరేమీ దొరకలేదు. ఈ రాజకీయ మనస్తత్వం (political mindset) తొలగిపోని కారణంగా ముస్లింలు ప్రతి చోట ఈ విధమైన అవాస్తవ రాజకీయాలను నడుపుతున్నారు. దాని పరిణామంగా మరింత వినాశనానికి గురవుతున్నారు.

## 9. ఫికాహ్ నమూన వల్ల జరిగిన నష్టం

సహబాల (ప్రవక్త సహాచారుల), తాబయీన్ల (ప్రవక్త సహాచారుల శిష్యుల) కాలంలో ఫికారంగం ఒక పటిష్టమైన రంగం (independent discipline) గా లేదు. ఈ ఫికారంగం అబ్బాసి పరిపాలనా (750 -1258) కాలంలో ఏర్పడింది. సహజంగా పికాకు చెందిన చాలా విషయాలు కాలానుగుణ అవసరాలకు అనుగుణంగా తయారు చేయడం జరిగింది. కానీ తర్వాత అవి పవిత్రతను పొంది ఇస్లాంలో శాశ్వతమైన భాగంగా భావించడం జరిగింది. ఈ పరిమితికి చేరుకుని ముస్లిం ఖిలాఫత్ తర్వాతి కాలంలో ఏ విధంగానైతే ఒక కాలం చెల్లిన నిర్మాణంగా మారిందో, అదేవిధంగా ఫికా రంగం కూడా కాలం చెల్లిన నిర్మాణంగా పరిణమించింది.

దీనికి ఒక ఉదాహరణ ఏమిటంటే, ఇక నిర్మాణం జరుగుతున్న కాలంలో ప్రింటింగ్ ప్రెస్ ఆవిష్కరించబడలేదు. పుస్తకాలు కంఠస్థమైనా చేయబడేవి, లేదా ప్రాచీన విధానమైన తోలు కాగితాల (parchment) పై రాయడమైన జరిగేది. ఆ కాలపు ముస్లిం పండితులు ఖురాన్ ను పరిరక్షించే విషయంలో మరింత సున్నితంగా మారారు. ఆ కాలంలో కొందరు వ్యక్తులు ఖురాన్ను ఫార్సీలో అనువదించారు. తద్వారా ఒక సమస్య జనించింది. అనువాదంతో పాటు ఖురాన్ అరబిక్ టెక్స్ట్ ను కూడా ఖచ్చితంగా పొందుపరచాలని అప్పటి పండితులు ఫత్వా ఇచ్చారు. ప్రింటింగ్ యుగానికంటే ముందటి ఈ ఈ సమస్య ప్రింటింగ్ యుగం తర్వాత కూడా పవిత్రంగా నిలిచింది. ఈ విషయానికి సంబంధించి ఒక ఉదాహరణ ఈ క్రింది నకలు చేసిన ఒక సమస్య దాని పరిష్కార ఫత్వా ద్వారా తెలుస్తుంది.

సమస్య: ఖురాన్ అనువాదాన్ని అరబిక్ టెక్స్ట్ లేకుండా అచ్చు వేయడం, దానిని ప్రచారం చేయడం సమ్మతమేనా?

ఫత్వా: అరబిక్ టెక్స్ట్ లేకుండా కేవలం అనువాదాన్ని ముద్రించటం నిషేధించబడింది. పండితులు దీనిని నిరాకరించారు. దాని నిషేధంపై పండితులందరూ ఏకాభిప్రాయాం (ఇజ్మాహ్) ఉటంకించబడింది. ముఫ్తీ మొహమ్మద్ షఫీ ఉస్మాని దానిపై ఒక ప్రత్యేక పత్రికను రచించారు. అందులో అల్లమా షరన్బలాలీ ఈ అంశంపై రాసిన పటిష్టమైన పత్రికను ప్రస్తావిస్తూ, ఇలా రాశాడు. "నలుగురు సుప్రసిద్ధ ఇస్లామీ పండితులు అరబిక్ టెక్స్ట్ లేకుండా

ఖురాన్ను అరబిక్ టెక్స్ట్ లేకుండా రాయడాన్ని చాలా నిస్కర్షగా నిషేధించారు.'' మహమ్మద్ ఉస్మాని ఇంకా ఇలా రాశారు. ''అరబిక్ టెక్స్ట్ లేకుండా ఖురాన్అనువాదాన్ని రాయడం లేదా రాయించడం, ముద్రించడం వంటి విషయాలలో అటు ముస్లిం సమాజమును, ఇటు నలుగురు సుప్రసిద్ధ ఇస్లాం పండితుల (ఐమ్మ ఎ అరబా) దృష్టిలోనూ దీని నిషేధంపై ఏకాభిప్రాయం ఉంది.'' -జవాహిరుల్ ఫికాహ్, 1వ భాగం, పే.నెం. 97

పైన పేర్కొన్న ఫత్వాకు నిస్సందేహంగా ఏవిధమైన ఖురాన్ లేదా హదీసు వాక్యం మూలంగా లేదు. ఆ ఫత్వాను కేవలం ఒకే మూలం ఆధారంగా సరైనదిగా నిర్ధారించవచ్చు. అదేమిటంటే, అది ప్రింటింగ్ యుగానికి ముందు పరిస్థితులకు సంబంధించిన ఒక ''సమయానుకూల ముందు జాగ్రత్తగా చర్య''. నేటి ప్రింటింగ్ యుగంలో ఈ కాలానుగుణ జాగ్రత్తలు అలాగే కొనసాగించడం కేవలం ఒక మానసిక స్తబ్దతకు చెందిన వ్యవహారం అవుతుంది. అంతేగాని, నిజానికి అది అంత అతి జాగ్రత్తగా పాటించాల్సిన విషయం కాదు. ఇప్పుడు ఈ ప్రింటింగ్ యుగంలో ఖురాన్ సంరక్షణ ఎంత పటిష్టంగా జరిగిందంటే, ఇప్పుడు ఏ ప్రాచీన విధానపు జాగ్రత్త పాటించినా అది పూర్తి అర్థ రహితమైపోతుంది.

ఈ విధమైన ముఫ్తీలు తమ ''స్తంభించిన మనస్తత్వం'' మూలంగా మరో ఫత్వాని కూడా ఇచ్చారు. ఈ ఫత్వా ''అపవిత్రత'' అనే స్వయం కల్పిత భావన ఆధారంగా ఉంది. ఈ రెండో ఫత్వా ప్రకారం ఖురాన్ అనువాదాన్ని ఒకవేళ అరబిక్ టెక్స్ట్ తో పాటు అచ్చు వేసినట్లయితే ముస్లిమేతరులకు దానినివ్వడం సమంజసం కాదు. ఎందుకంటే వారు ఖురాన్ను అగౌరవ పరుస్తారు. అరబిక్ టెక్స్ట్ లేకుండా ఖురాన్ అనువాదాన్ని ముద్రించడం నిషేదితమట. ఖురాన్ అనువాదాన్ని అరబిక్ టెక్స్ట్ తో పాటు అచ్చు వేస్తే దానిని ముస్లిమేతరుల చేతికి ఇవ్వడం కూడా నిషేదితమేనట. అంటే, మొదటి సందర్భంలో అచ్చు వేయడం నిషేధం. రెండవ సందర్భంలో దానిని వినియోగించడం కూడా నిషేధమే.

మానసిక స్తబ్దత దాని పరిణామం రిత్యా ఎంత వినాశకరమైనదో ఈ ఉదాహరణ ద్వారా అంచనా వేయవచ్చు. ఇలాంటి ముతక ఫత్వాల పరిణామంగా అల్లా వైపు పిలిచే సందేశ కార్యం ఆచరణాత్మకంగా రద్దయిపోయింది. ఈ సందేశ కార్యానికి అతిపెద్ద మార్గం ఖురాన్ అనువాదాన్ని వివిధ భాషలలో ముద్రించడం, చాకచక్యంగా దానిని జనాల దాకా చేరవేయడం.

కానీ, పైన ప్రస్తావించిన తలతిక్క ఫత్వాల కారణంగా ముస్లింలలో అల్లా వైపు పిలిచే మనస్తత్వమే ఏర్పడలేదు. సందేశ రంగం ఆచారణాత్మకంగా కుచించుకు పోయింది. నేటి కాలంలో భగవంతుని గ్రంథం ప్రతి భాషలో ముద్రించి, దానిని పూర్తి మానవాళికి చేరవేయడం కోసమే ప్రింటింగ్ ప్రెస్ దశ వచ్చింది. కానీ ఈ ప్రెస్ యుగంలో 300 ఏండ్లకంటే అధికకాలం గడిచిపోయింది. కానీ ఇంతవరకు ఈ పని పూర్తవలేదు.

ఈ ఉదాహరణకు భిన్నమైన మరో ఉదాహరణ తుర్కియేలో జరిగింది. తుర్కియే లోనే పట్టణమైన ఇస్తాంబుల్లో ఒక చారిత్రక మస్జీదు (రుస్తుం పాషా మస్జిద్) ఉంది. ఇది చాలా పెద్ద మస్జిదు. అనేకమంది పర్యాటకులు దీనిని సందర్శిస్తుంటారు. తుర్కియేకు చెందిన ఇమామ్ కు మా సహచరులు ఖురాన్ ఆంగ్ల అనువాద ప్రతిని ఇచ్చారు. ఆ ఇమాము దానిని సంతోషంగా స్వీకరించారు. ఆ తర్వాత ఆయన పెద్ద సంఖ్యలో ఈ ఆంగ్ల అనువాదాన్ని తుర్కియేలో ముద్రింప చేశారు. దానిని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం కోసం ఖురాన్ సైజుకి సరిపోయేంత ఒక అందమైన బ్యాగ్ ని కూడా తయారు చేయించారు.

ఇప్పుడు ఆయన వాటిని ఒక క్రమ పద్ధతిలో మస్జిదుకు వచ్చే పర్యాటకులకు అందిస్తున్నారు.

ఆ పద్ధతి ఏమిటంటే, ఆయన మస్జిద్ ప్రాంగణంలోని ఒక టేబుల్ పై ఖురాన్ అనువాదాలను ఉంచారు. ఇంకా అక్కడ ‘‘ఇది మీకోసం మస్జీదు తరుపున నుండి ఉచిత ఆధ్యాత్మిక బహుమాణం (free spiritual gift)’’ అని రాశారు. అందువల్ల మస్జీదుకు వచ్చే ముస్లిమేతర యాత్రికులు పెద్ద మొత్తంలో ఖురాన్ ఆంగ్ల అనువాదాన్ని ఎంతో సంతోషంగా పొందుతున్నారు.

ఈ తేడా ద్వారా తుర్కియేకు ఉన్న అనుకూల కోణం గురించి అంచనా వేయవచ్చు. అతా తుర్క్ ఆపరేషన్ తర్వాత టర్కీలో ఈ స్తబ్దత వీగిపోయింది. జనాలలో బహిరంగత (openness) వచ్చింది. దీని వివిధ వ్యక్తీకరణలలో ఒక వ్యక్తి కరణ ఏమిటంటే, జనాలలో మతపరమైన స్తబ్దత మనస్తత్వం అంతమైపోయింది. వారు విషయాలను ఉన్నది ఉన్నట్టుగా చూడ నారంభించారు. అంతేగాని వారు ప్రాచీనత్వం, పిడివాదం ఆధారంగా చూడట్లేదు.

## 10. తుర్కీయే పాత్ర

తుర్కీయే మధ్యప్రాచ్యానికి చెందిన ఒక దేశం. అది కొంత భాగం ఆసియాలనూ, మరికొంత భాగం ఐరోపాలోనూ కలిగి ఉంది. రెండు ఖండాల మధ్య అది ఉండటం నాగరికంగా, రాజకీయంగా దాని చరిత్రను రూపొందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది.

Turkey is a country of the Middle East lying partially in Asia and partially in Europe. It%µ%s location in two continents has been a central factor in its history, culture and politics. Turkey has often been called a bridge between East and West. (EB. 18/782)

టర్కీకు చెందిన ఆసియా భూభాగాన్ని అనతోలియా (Anatolia) అని, దాన్ని యూరోప్ భూభాగాన్ని థ్రేస్ (thrace) అని అనడం జరుగుతుంది. తుర్కీయేకి ఈ భిన్నమైన భౌగోళికత ఎలా ఏర్పడిందన్న అంశాన్ని భూ విజ్ఞాన శాస్త్రవేత్తలు పరిశోధించారు. వారు చెప్పేదేమిటంటే, 200 మిలియన్ ఏండ్లకు పూర్వం భూమి పరిపూర్ణ గోళాకారంలో ఉండేది. ఆ తర్వాత దాని ఉపరితలంపై పేలుడు ప్రక్రియ జరిగింది. ఈ సిద్ధాంతాన్ని భౌగోళిక శాస్త్ర పరిభాషలో డ్రీఫ్టింగ్ కాంటినెంట్ థియరీ (drifting continent theorie) అనడం జరుగుతుంది. ఈ ప్రక్రియ క్రమక్రమంగా 140 మిలియన్ ఏండ్ల వరకు కొనసాగింది. దాని తర్వాత భూమిపై ఉన్న నీరు సముద్రాలుగా రూపాంతరం చెందింది. పొడి ప్రాంతాలు ఐదు వేరు వేరు ఖండాలుగా మారాయి. అందువల్ల తుర్కీయేకు ప్రస్తుతం ఉన్న భౌగోళిక మ్యాప్ తయారవడంలో 100 మిలియన్ ఎండ్ల కంటే అధిక కాలం పట్టింది.

తుర్కీయేకు ఉన్న ఈ భిన్నమైన భౌగోళికత యాదృచ్ఛికంగా ఏర్పడలేదు. నిస్సందేహంగా దీని వెనకాల భగవంతుని ప్రణాళిక కూడా ఉంది. ఈ విభిన్న భౌగోళిక నిర్మాణం కారణంగా, తర్వాతి కాలంలో మానవ చరిత్రలో తుర్కీయే భిన్నమైన పాత్రను పోషించడం సాధ్యమైంది.

ఇస్లాం ఆవిర్భావం అరేబియాలో జరిగింది. కొన్ని నిర్దిష్ట కారణాలవల్ల అరబ్ ప్రజలు పెద్ద సంఖ్యలో సిరియాకు వెళ్ళేవారు. సిరియా దేశం తుర్కీయేతో ముడిపడి ఉంది. అరబ్‌లో ఇస్లాం ఆవిర్భవించినప్పుడు విశ్వాసులు అరబ్ ప్రాంతానికి ఉన్న ఇరుగుపొరుగు దేశాలలో

ధర్మ ప్రచారం కోసం వెళ్లేవారు. అందువల్ల వారిలోనే ఒక బృందం సిరియా గుండా ప్రయాణించి తుర్కియే లోనూ ప్రవేశించింది. ఈ ప్రక్రియ సహబాల కాలంలో ప్రారంభం అయ్యింది. అందువల్లనే టర్కీలో అనేకమంది ప్రవక్త సహచరుల సమాధులు కానవస్తాయి. వాటిలో ఒకటి హాజరత్ అబూ అయూబ్ అన్సారీది. ఆయన సమాధి ఇస్తాంబుల్ లో ఉంది. ఆ విధంగా టర్కి ఒక వైపేమో ప్రాచీన మత సంప్రదాయాన్ని పునికి పుచ్చుకుంది. మరోవైపేమో బాసర జల సంధి మీదుగా బ్రిటిష్ ఇంజనీర్లు ఆధునిక శైలిలో నిర్మించిన వంతెన సూచనాత్మకంగా యూరోప్ టెక్నాలజీని తలపిస్తుంది. ఈ విధంగా తుర్కియే తూర్పు,పశ్చిమ నాగరికతల నడుమ ఒక సంగమం (junction) గా పనిచేస్తుంది.

తుర్కియేకు ఉన్న ఈ ప్రత్యేక భౌగోళికత, దాని మిషన్ ఏమిటన్నది సూచనాత్మకంగా తెలియజేస్తుంది. ఆ మిషన్ ఏమిటంటే, తూర్పు నుండి లభించిన దైవిక మార్గదర్శకత్వం (divine guidance) ను పాశ్చాత్యుల దాకా చేరవేయడం.

నేడు ప్రపంచంలో 60 ముస్లిం దేశాలు లేదా ముస్లిం జనాభా మెజారిటీగా ఉన్న ప్రాంతాలు ఉన్నాయి. కానీ పైన తెలిపిన పరిస్థితులు ఉన్న దేశం ఒక్కటి కూడా లేదు. ఈ ఆవశ్యక పరిస్థితులు అనూహ్యంగా టర్కీలో మాత్రమే కానవస్తాయి. అందుకోసం దాదాపు నిస్సందేహంగా నేడు సందేశ కార్య వ్యవహారంలోని ఆవశ్యకతలన్నిటికీ తుర్కియే కేంద్రం అవ్వగలదు. సకల లోకాల ప్రభువు తుర్కియేను ఎన్నుకున్నాడు.

ఈ వ్యవహారాల్లో పరిణామం అతా తుర్కి కూడా ఒక మద్దతు పాత్ర (supporting role) ఉంది. ముస్లింలలోని మతపరమైన విభాగంలో సర్వసాధారణంగా కమాల్ అతాతుర్క్ చెడ్డపేరు మూటగట్టుకున్నారు. కానీ వాస్తవం ఏమిటంటే, కమాల్ అతా తుర్కు చేసినదంతా రాడికల్ ఆపరేషన్. ఏ పెద్ద నిర్మాణం చేయాలన్న, ఎల్లవేళలా ఈ విధమైన రాడికల్ ఆపరేషన్ అవసరమవుతుంది.

నా అధ్యయనం ప్రకారం కమాల్ అతా తుర్క్ ఇస్లాం శత్రువు కాదు. ఆయన వాస్తవానికి ఇస్లాం పేరు మీద నిర్మించిన స్వయం కల్పిత కట్టడాన్ని కూల్చాలి అనుకునేవాడు. టర్కీ ప్రజలలో గూడు కట్టుకున్న పిడివాదం, స్తబ్దతను అంతమొందించడం, తుర్కియేలో పారదర్శకత (openness), జ్ఞానోదయా (enlightenment) ల దశ రావటం, టర్కీ ప్రజలను

ప్రాచీన మూఢనమ్మకాల నుండి బయటికి తీసి ఆధునిక విజ్ఞాన యుగంలోకి ప్రవేశపెట్టడం, టర్కీలో సెక్యులర్ ఎడ్యుకేషన్ ప్రోత్సహించడం మొదలగునవి ఆయన ఉద్దేశ్యాలు. ఈ విధమైన ఉద్యమాత్మక మార్పు రాడికల్ ఆపరేషన్ లేకుండా జరగదు. కమాల్ అతా తుర్క్, టర్కీలో తీసుకురావాలనుకున్న రిఫార్మ్స్ గురించి ఆయన చెప్పిన ఒక మాట ద్వారా అంచనా వేయవచ్చు.

"జీవితంలో అత్యంత నమ్మదగిన మార్గదర్శి సైన్స్"

## 11. కమాలిజం వాస్తవికత

కెమాల్ అతా తుర్కు చేపట్టిన ఉద్యమాన్ని కెమాలిజం (kamalism) అనడం జరుగుతుంది. ఈ ఉద్యమం ఇస్లాం వ్యతిరేక ఉద్యమం కాదు. దాని వాస్తవ రిత్యా ఇది స్తబ్దత వ్యతిరేక (anti stagnation) ఉద్యమం. టర్కీలో కమాల్ అతా తుర్క్ దశ 1920 తర్వాత ప్రారంభమైంది. అంతకుముందు టర్కీ పూర్తిగా మానసిక స్తబ్దతకు గురైంది. ఆ కాలంలో అప్పటికే తన పొరుగున ఉన్న యూరోప్లో మోడ్రన్ ఎడ్యుకేషన్, మోడ్రన్ ఇండస్ట్రీలు వచ్చేసాయి. కానీ టర్కీ అప్పటి వరకు కూడా ప్రాచీన సాంప్రదాయక దశలోనే మగ్గుతుంది. ఈ పరిస్థితులను అంతమొందించే ప్రక్రియలో తుర్కీయేలోని చాలామంది ప్రజలలో టర్కీని మోడ్రనైజ్ చేయాలన్న మనస్తత్వం జనించింది. కమాల్ అతా తుర్క్ వాస్తవానికి ఈ మనస్తత్వానికి నాయకునిగా ఆవిర్భవించారు.

టర్కీలో కమాల్ అతా తుర్కు కు 1923లో అధికారం దక్కింది. ఆ తర్వాత ఆయన దేశంలో రాడికల్ సంస్కరణలు చేశారు. ప్రత్యేకించి విద్య, పరిశ్రమలలో టర్కీని యూరోప్ స్థాయిలో అభివృద్ధి పరిచే ప్రయత్నం చేశారు. అతా తుర్క్ కంటే ముందు టర్కీలో అక్షరాస్యత 20% శాతానికి మించి లేదు. కానీ, కమాల్ ఆపరేషన్ పరిణామంగా టర్కీలో అత్యంత వేగంగా అక్షరాస్యత 90% శాతానికి చేరుకుంది.

The literacy rate did increase greatly after the alphabet reform from around 20% to over 90.

టర్కీ కి చెందిన ఒక చరిత్రకారుడు ఇలా రాశాడు. "కమాల్ పరిపాలన టర్కీలో భారీ

మార్పులను తీసుకువచ్చింది. అది టర్కీలో సెక్యులరిజంను ప్రోత్సహిస్తూ, పరిపాలన వ్యవస్థను మోడ్రనైజ్ చేసింది. విద్యను అభివృద్ధి పరచడంలో ప్రత్యేకంగా దృష్టి పెట్టడం జరిగింది. పరిశ్రమలు బ్యాంకింగ్ వ్యవస్థలను చాలా విస్తరింప చేయడం జరిగింది.''

Kemalist administration brought about a thorough secularisation and modernisation of the administration, with particular focus on the education system. The development of industry was promoted by strategies such as important substitution and the founding of the state enterprises and state banks.

కమాల్ అతా తుర్క్ చేపట్టిన ఈ చర్యల ఫలితంగా నేడు టర్కీ ఆధునిక సంస్కరణల రిత్యా ఒక అభివృద్ధి చెందిన దేశం (developed country) అయ్యింది. టర్కీ పరిశ్రమలు, టర్కీ నగరాలు అభివృద్ధి పరంగా యూరోప్కు ఏమాత్రం తీసిపోవు. యూరోప్లో ఏ వర్క్ కల్చర్ అయితే కాన వస్తుందో అదే కల్చర్ టర్కీలోనూ ఉంది. కమాల్ అతత్తుర్క్ తన 18 ఏళ్ల పరిపాలనలో అనేక తప్పిదాలు చేశాడు అన్నది వాస్తవం. కానీ ప్రతి సంస్కర్త తప్పులు చేయడం సర్వసాధారణం. ఇందులో ఏ సంస్కర్తకు మినహాయింపు (exception) లేదు. సంస్కరణ జరిగేటప్పుడు, తరువాతి పరిణామాలనే పరిగణలోకి తీసుకోవాలేగాని, ఆపరేషన్ కాలంలో జరిగిన కొన్ని పొరపాట్లను పరిగణించకూడదు. నిస్సందేహంగా అతా తుర్క్ రాడికల్ సంస్కరణల కారణంగానే నేడు టర్కీ కు అభివృద్ధి పరంగా ఇంత హెూదా దక్కింది. దీన్ని బట్టి టర్కీ ఇతర ముస్లిం దేశాలకు ఒక నమూనా అని చెప్పడం ఎంతో సరైన విషయం. ఇతర ముస్లిం దేశాలు కూడా అతా తుర్క్ ఆపరేషన్ లోనే కొన్ని ప్రతికూల కోణాలను విడిచిపెట్టి, దాని అనుకూల కోణాలను అనుసరిస్తూ తమ దేశాలను ఆధునిక కొలమాణం రిత్యా అభివృద్ధి పరుచుకోవాలి.

## 12. టర్కీ ఆధునిక స్వరూపం

సుప్రసిద్ధ ప్రాప్యవాది అయినా ఫిలిప్ కె. హిట్టీ (Philip k. Hitti) అరబ్ చరిత్ర మీద ఒక పుస్తకం రాశాడు. ఈ పుస్తకం ఆ అంశంపై రాయబడిన ఒక ప్రామాణిక గ్రంథం గా భావించబడుతుంది. అది యూనివర్సిటీలలోని పాఠ్య ప్రణాళికలో పొందుపరచడం జరిగింది.

ఈ పుస్తకం విభిన్న భాషలలో అనువాదం చేయడం జరిగింది. ఇంగ్లీషులో దాని అసలు టైటిల్:

History of the Arabs: from the earliest times to the present.

822 పేజీలు గల ఈ పుస్తకంలో అరబ్బుల విద్య, మేధ చరిత్రను ప్రామాణిక మూలాలు (authentic sources) ను ఉటంకిస్తూ రాయడం జరిగింది. ఈ పుస్తకంలో వైజ్ఞానిక సాహిత్య పురోగతి (scientific under literal progress) గురించి ఒక అధ్యాయం ఉంది. దానిలో రచయిత అరబ్బుల పురోగతి గురించి చెబుతూ ఒకానొక సమయంలో ఇబ్నె సీనా రాసిన పుస్తకం మెడికల్ బైబిల్ అనే పిలవబడేది అని తెలియజేశాడు (పే.నెం 368). దాని ప్రస్తావన చేస్తూ, తర్వాతి శతాబ్దాలలో అరబ్బులు తమ అభివృద్ధి వేగాన్ని కొనసాగించలేకపోయారని తెలిపాడు.

> Reverence for the past with its traditions, both religious and scientific, has bound the Arab intellect with filters which it is only now beginning to shake off. (P.381)

అంటే ప్రాచీన విధానాలను పవిత్రమైనదిగా భావించడం జ్ఞానపరంగానూ, మతపరంగానూ అరబ్ మేధస్సులకు అభివృద్ధి పథంలో అవరోధం అయ్యింది. ఇప్పుడిప్పుడే అందులో మార్పు వస్తున్నది. అయితే, అది ఇంకా కేవలం ప్రారంభ దశలోనే ఉంది.

ఫిలిప్ హిట్టీ ఏదైతే అరబ్బుల గురించి రాసాడో, అదంతా పూర్తి ముస్లిం సమాజాన్ని కూడా వర్తిస్తుంది. దీనికి టర్కీ కూడా మినహాయింపు కాదు. ఇతర ముస్లిం దేశాలలో ఉన్న పరిస్థితులన్నీ టర్కీలోనూ జనించాయి. నేటి కాలంలో పూర్తి ముస్లిం ప్రపంచం ప్రాచీన, ఆధునిక సంఘర్షణలలో తచ్చాడుతుంది. దీని ప్రకారం ఇతర ముస్లిం దేశాలలో కాన వచ్చిన పరిస్థితులే టర్కీలోను కానవచ్చాయి.

అయితే, ఒక తేడా ఉంది. అదేమిటంటే, టర్కీ భౌగోళికత రీత్యా యూరోప్ సరిహద్దులలో ఉంది. అది యూరోప్ ఖండంలోని ఒక భాగం కూడా. అందువల్ల సహజంగా జరిగిందేమిటంటే, పునరుజ్జీవనం (Renaissance) తర్వాత యూరోప్ లో నెలకొన్న ఆధునిక

పరిస్థితుల ప్రభావం టర్కీ మీద కూడా పడింది. టర్కీలో “తూర్పు - పశ్చిమ” సంఘర్షణగా పిలువబడే సంఘటన వాస్తవానికి ఆ ప్రాంతంలో కానవచ్చే నాగరిక ఉద్యమ పరిణామం. అంతేగాని అది యాదృచ్ఛికంగానో లేదా కుట్రపూరితంగా జరిగింది కాదు.

టర్కీ ప్రత్యేక భౌగోళిక స్థితి పరిణామంగా సహజంగానే టర్కీలో వెస్టర్నైజేషన్ (west-ernization) లేదా సెక్యులరిసేషన్ (secularisation) అనబడే ప్రక్రియ మొదలైంది. అనేక మంది ఆధునిక టర్కీష్ తత్వవేత్తలే ఈ ఉద్యమ రథసారథులు. ఉదాహరణకు మొహమ్మద్ నాముఖ్ కమాల్ (1840 - 1888), మొహమ్మద్ జియా గోక్లిప్ (1875 - 1924) వగైరా.. సుప్రసిద్ధ యంగ్ టర్క్ (young Turk) ఉద్యమం కూడా ఇందులో ఒక భాగమే.

టర్కీ కు చెందిన సుల్తాన్ సలీం-1 (మరణం 1520) రాజకీయరంగంలో ఈ ఉద్యమానికి మద్దతుదారుడు. టర్కీ నవీనీకరించబడాలని ఆయన కోరుకునేవారు. ప్రత్యేకించి పరిపాలన వ్యవస్థను మోడ్రనైజ్ చేయాలని తలపోసేవారు. ఈ పరంపరలో సుల్తాను టర్కీ సైన్యానికి పాశ్చాత్య ఆయుధాలను అందించే ప్రయత్నం చేశారు. కానీ అప్పుడు టర్కీలో నెలకొన్న పరిస్థితులు ఇలాంటి పునరుద్ధరణ అనుకూలంగా లేవు. అందుచేత సంస్కర్తల ప్రయత్నాలు ఫలించలేదు. పైగా స్వయంగా సుల్తాన్ సలీం గద్దె దిగాల్సి వచ్చింది.

టర్కీలో ఇస్లాం సహబాల కాలంలోనే ప్రవేశించింది అనే విషయం అందరికీ తెలిసిందే. అంతకు పూర్వం టర్కీ రోమన్ సామ్రాజ్య స్వాధీనంలో ఉండేది. ముస్లింలు రోమన్ సామ్రాజ్యాన్ని కూల్చాక, టర్కి ముస్లిం రాజ్యంలో ఒక భాగం అయింది. రోమన్ సామ్రాజ్యకాలంలో టర్కీ జనాభా అత్యధికంగా క్రైస్తవ విశ్వాసానల్ని కలిగి ఉండేది. కొత్త పరిస్థితుల రిత్యా అక్కడ ఇస్లాం వేగంగా వ్యాపించింది. అరబీ భాషా విస్తృతంగా వ్యాప్తి చెందింది. టర్కీ నగరాలలో అత్యధిక సంఖ్యలో అరబి మద్రాసాలు స్థాపితమయ్యాయి.

టర్కీ కి చెందిన ఈ అరబీ మద్రాసాలు చివరి వరకు తమ సాంప్రదాయిక విధానాలపైనే కొనసాగాయి. ఈ మద్రాసాలలో పూర్తిగా సాంప్రదాయవాద వాతావరణం నెలకొని ఉండేది. ఈ మద్రాసాల నుండి పెద్ద సంఖ్యలో పండితులు ఉద్భవించారు. క్రమంగా టర్కీలో పండితులకు చాలా బలమైన స్థానం లభించింది. వారి బలం ఎంతలా ఉండేదంటే, కొత్తగా ఎన్నికైన ఖలీఫా “జామియా అయ్యూబ్ (సహాబి అబు అయుబ్ అన్సారీ గారి సమాధి) లో

హాజరయ్యాక, అక్కడి షేకుల్ ఇస్లాం, అతని నడుముకు ఆనవాయితీగా వస్తున్న కరవాలన్ని తన చేత్తో కట్టనంత వరకు అతని ఖిలాఫత్ పరిపూర్ణం అయ్యేది కాదు. ఇది ఖలీఫా పఠిషేకంలో ఒక తప్పనిసరి భాగం.

ఈ చారిత్రక కారణాల రిత్యా టర్కీ మత పండితులకు టర్కీలో అత్యంత బలమైన పొజిషన్ లభించింది. టర్కీ పండితులు ఇతర దేశాల మాదిరి వారి పరిమిత వాతావరణంలో జీవించేవారు. వారికి బయటి ప్రపంచంలో చోటు చేసుకుంటున్న మార్పుల గురించి ఎటువంటి జ్ఞానం ఉండేది కాదు. వారు తమ సాంప్రదాయక వాదం మూలంగా టర్కీను నవీకరించే ఉద్యమాన్ని తీవ్రంగా వ్యతిరేకించేవారు. దీనికి ఉదాహరణ ఏమిటంటే, పశ్చిమంలో క్రీస్తు శకం 15వ శతాబ్దంలో కదిలే రకం ప్రింటింగ్ ప్రెస్ ఆవిష్కరణతో ప్రింటింగ్ లోకంలో ఆశ్చర్య చకితం చేసే విప్లవం వచ్చేసింది. కాని పండితులు ఈ నూతన టెక్నాలజీని "అరబీ లేదా టర్కీ భాషలో దేవుడు, దైవ ప్రవక్తల పేర్లు ఉంటాయని, ఈ ఆధునిక ముద్రణ పద్ధతిలో వాటిని కలగాపులగం చేయరాదు"అనంటూ దానిని రద్దు చేశారు. అదేవిధంగా, 1577 ఇస్తాంబుల్లో ఒక గొప్ప ప్రయోగశాల స్థాపించడం జరిగింది. దానిని కూడా ఇస్లాం వ్యతిరేకమైనదిగా పండితులు ఖరారు చేశారు. సరిగ్గా అప్పుడే యాదృచ్ఛికంగా ప్లేగు మహమ్మారి అక్కడ వ్యాపించింది. ఇది దేవుడి రహస్యంలో జోక్యం చేసినందుకుగాను పడిన కఠిన శిక్ష అని పండితులు అభిప్రాయపడ్డారు. చివరికి 1580లో ప్రజల ఒత్తిడి కారణంగా ఈ ప్రయోగశాలను కూల్చివేయాల్సి వచ్చింది. ఇంకా ఇలాంటి సంఘటనలు చాలా జరిగాయి. (ఇద్రాక్ జవాలే ఉమ్మత్‌బీ రచయిత: రాశీద్ షాజ్‌బీ 2వ భాగంబీ పే నెం: 177)

సాంప్రదాయవాదులైన పండితుల తీవ్ర వ్యతిరేకత కారణంగా టర్కీలో జన్మించిన పరిస్థితుల పరిణామంతో ఆధునిక సంస్కర్తల స్వరాలు నొక్కబడ్డాయి. మరోవైపు తీవ్ర ఒత్తిడి కారణంగా సుల్తాన్ సలీం-1 తన ఎనిమిదేళ్ల పరిపాలన తర్వాత 1520లో సింహాసనం విడాల్సి వచ్చింది.

## 13. రాడికల్ మార్పు

ఆధునిక యుగంలో నెలకొన్న పరిస్థితులు టర్కీని మోడరనైజ్ చేయడం తప్పనిసరి చేశాయి. మొదటగా టర్కిష్ సంస్కర్తల ద్వారా ఈ ప్రయత్నం మొదలైంది. ప్రారంభంలో ఉ

ద్యమం క్రమంగా మార్పు (gradual change) నియమం ఆధారంగా సాగింది. కానీ 19వ శతాబ్దం చివర్లో ఈ ప్రక్రియ క్రమంగా మార్పు అనే నియమంపై ప్రాక్టికల్ పూర్తవదని స్పష్టం అయ్యింది. దీని తర్వాత, చారిత్రక వేగం అనుగుణంగా ఆలోచించే మేధస్సుల్లో రాడికల్ మార్పు (radical change) అనే మనస్తత్వం జన్మించింది. ఈ మనస్తత్వం చివరికి కమాల్ అతా తుర్క్ (1882 - 1938) రూపం దాల్చింది.

రాడికల్ మార్పు స్వభావం, క్రమంగా మార్పు (gradual change) కు పూర్తి భిన్నమైనది. క్రమంగా మార్పు ఎల్లవేళలా మధ్యస్థ నియమాల ఆధారంగా నడుస్తుంది. కానీ రాడికల్ మార్పులో ప్రతిసారి తీవ్రవాద (extremism) ధోరణి తెరమీదికి వస్తుంది. ఆధునిక టర్కీలో జరిగింది ఇదే. గత సంస్కర్తలు ఏ పనైతే మధ్యస్థ ధోరణితో చేయడంలో విఫలం అయ్యారో, దానిని కమాల్ అతా తుర్క్ తీవ్రవాద ధోరణిలో పరిపూర్ణం చేశాడు. కమాలిజంలో కానొచ్చే తప్పిదాలన్నీ ఈ తీవ్రవాద ధోరణి పరిణామాలే.

కమాల్ రాడికలిజం ఎక్కువ కాలం సాగకపోవడం టర్కీ అదృష్టం. అతి తక్కువ వ్యవధిలోనే టర్కీలో కమానిజంను దిద్దుబాటు చేసే సంస్కర్తలు జన్మించారు. వారు టర్కీ ఉద్యమాన్ని విజయవంతంగా మధ్యస్థ ధోరణి వైపు మరలిచారు. ఈ సంస్కర్తలలో బదీవుజ్జమాన్ సయ్యాద్ నూర్సీ (1876-1960) కు ప్రత్యేక స్థానం కలదు.

కమాల్ అతా తుర్క్ తన తీవ్రవాద ధోరణి ఆధారంగా సెక్యులర్ రంగం మతరంగం నడుమ విచక్షణ చూపలేదు. ఆయన సెక్యులర్ రంగాలలో అవసరమైన సంస్కరణలు తేవడంతో పాటు మతరంగాలపై అనవసరంగా బుల్డోజర్ నడిపాడు. మకరంగాలకు సంబంధించినంతవరకు అక్కడ వేరే పని చేయాల్సింది. అదేమిటంటే, మతం అసలు జీవాన్ని (spirit) అలాగే కొనసాగిస్తూ దానిని ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం.

తర్వాత మితవాద సంస్కర్తలు ఈ తీవ్రవాదాన్ని సరి చేశారు. వారు సెక్యులర్ రంగాలలో మోడ్రనైజేషన్ను అలాగే ఉంచి మత రంగాలను మరోమారు వాటి అసలు మూలం వైపు మళ్లించారు.

ఈ సంస్కరణాత్మక పని ఫలితంగా టర్కీలోనే మతం తన అసలు రూపం లో మళ్ళీ

స్థాపితం అయ్యింది. అక్కడి మస్జీదుల నుండి మొదటి లాగే అరబీ నుండే అజాన్లు వినిపిస్తున్నాయి. నమాజ్ వ్యవస్థ మొదటి లాగే తన వాస్తవ రూపంలో స్థాపితమైంది. అన్ని మతరంగాలు స్వతంత్రంగా తమ పని చేసుకుని పోతున్నాయి. వగైరా.. ఆధునిక టర్కీలో కమాలిజం దశ నడవట్లేదు. కానీ అక్కడ మరో కొత్త దశ నడుస్తుంది. దానిని నియో కెమాలిజం (neo- kemalism) లేదా సంస్కరణ చెందిన కమాలిజం అనవచ్చు.

## 14. సందేశ సామ్రాజ్యం (Dawah Empire)

టర్కీ తన వ్యక్తిగత ప్రత్యేకతల ఆధారంగా ముస్లిం ప్రపంచంలో ఒక భిన్నమైన దేశ (country with the difference) స్థాయిని కలిగి ఉంది. ఇది ప్రతి యుగంలో దాని విలక్షణమైన పాత్ర ద్వారా వ్యక్తం అవుతుంది. 19వ శతాబ్దం చివరి వరకు పొలిటికల్ ఎంపైర్ పాత్ర పోషించింది. 20వ శతాబ్దంలో టర్కీ నిర్దేశకులు విశ్వవ్యాప్తంగా ఒక ఎడ్యుకేషన్ ఎంపైర్ను (educational Empire) స్థాపించడంలో సఫలురు అయ్యారు. 21 శతాబ్దంలో టర్కీకు ఒక మహోన్నత పాత్ర పోషణ నిర్ణీతమైంది. అదేమిటంటే, ఆధునిక యుగంలో ఇస్లాంకు చెందిన ఒక దావాహ్ ఎంపైర్ను స్థాపించడం. దావాహ్ ఎంపైర్ లేదా సందేశ సామ్రాజ్యం అనేది నేడు ఇస్లాంకు చెందిన ఒక అత్యంత ఆవశ్యకత. దాదాపు 60 ముస్లిం దేశాలలో, దానికి ఉన్న ప్రత్యేకతల రీత్యా దావాహ్ ఎంపైర్ను స్థాపించే అర్హత కలిగిన ఏకైక దేశం టర్కీ.

ఒకసారి టర్కీ పర్యటన (మే 2012) లో భాగంగా అక్కడి సుప్రసిద్ధ తోప్ కాపి మ్యూజియంను సందర్శించాను. ఆ మ్యూజియంలో ఒక ఖురాన్ ప్రాచీన ప్రతి ఉంచబడింది. ఆ ఖురాన్ ప్రతి ముద్రణాదశ (pre- printing age)కు పూర్వం ప్రవక్త సహచరుడి కలంతో రాయబడినది.

నేను మ్యూజియంలో ఆ ఖురాన్ ప్రతి ఉన్న ప్రదేశానికి చేరుకున్నప్పుడు, నా పరిస్థితి అతలాకుతలమైంది. ఈ వ్యవహారంపై తీవ్ర యోచన చేస్తుండగా నాకు ఖురాన్ లోని ఈ వాక్యం గుర్తొచ్చింది.

**సమస్త లోకవాసులను హెచ్చరించేవానిగా ఉండటానికిగాను తన దాసునిపై గీటురాయిని అవతరింపజేసిన అల్లాహ్ గొప్ప శుభకరుడు. -ఖురాన్ 25:1**

ఖురాన్ మౌన భాషలో నాతో, ‘‘ఓ ముస్లిం సమాజమా! నన్ను భగవంతుడు యావత్ మానవాళి కోసం పంపడం జరిగింది. మీరేమో నన్ను మ్యూజియంలో ఉంచి వేశారు’’ అని సంభాషిస్తున్నట్టు అనిపించింది.

ఖురాన్ లో మాటిమాటికి ఓ మానవులారా! ఓ ప్రజలారా! ఓ ఆదం సంతానమా లాంటి పదాలు పునరావృతమయ్యాయి. ఖురాన్ సకల లోకాల ప్రభువు పంపిన ఒక ప్రసంగం లేదా సందేశం. అది జన్మించే ప్రతి స్త్రీ పురుషుల దాకా చేరవేయడం కోసం అది పంపడం జరిగింది. కానీ విచిత్రమైన విషయం ఏమిటంటే, ఖురాన్ అవతరించి 1400 పూర్తయ్యాయి. కానీ ఇప్పటివరకు ఖురాన్ కు చెందిన దైవిక ప్రసంగం దాని శ్రోత (addressee) ల వరకు చేరనే లేదు. ఇంతవరకు డెలివరీ అవ్వని (undelivered) మానవ చరిత్రకు చెందిన ఏకైక సందేశం కూడా ఇదే.

21వ శతాబ్దపు జనాభా లెక్కలు తెలుపుతున్నది ఏమిటంటే, ప్రపంచంలో ఏడు బిలియన్ల కంటే అధికంగా జనాలు ఉన్నారు. కాబట్టి, ముహమ్మద్ అనుచర సమాజం ఈ దైవ సందేశాన్ని ఏడు బిలియన్ల జనాల వరకు చేరవేయాల్సి ఉంది. ముహమ్మద్ అనుచర సమాజం చేయాల్సిన అన్ని పనుల్లోకెల్లా ఇది చాలా పెద్ద పని. ఒకవేళ ఈ సమాజం ఆ పని చేయకపోతే, దానిపై ఖురాన్లోని ఈ వాక్యం వర్తిస్తుంది.

**ఓ ప్రవక్తా! నీ ప్రభువు తరపు నుంచి నీపై అవతరింప జేయబడిన దానిని (ప్రజలకు) అందజెయ్యి. ఒకవేళ నువ్వు గనక ఈ పని చెయ్యకపోతే, దైవప్రవక్తగా నీవు నీ ధర్మాన్ని నిర్వర్తించని వాడవవుతావు. అల్లాహ్ నిన్ను ప్రజల (కీడు) నుంచి కాపాడుతాడు. నిశ్చయంగా అల్లాహ్ తిరస్కారులకు సన్మార్గం చూపడు. -ఖురాన్ 5 : 67**

ఈ వాక్యం ప్రకారం అల్లాహ్ తరఫునుంచి అవతరించిన దాని ప్రచారం చేయకపోవడం వల్ల ప్రవక్తకు చెందిన దైవ దౌత్యమే అనుమానితం అవుతుంది. ఈ విధంగా దైవదౌత్య ముగింపు తర్వాత ముస్లిం సమాజం ఇప్పుడు అదే దైవ దౌత్య స్థానంలో ఉంది. ఇలాంటి

పరిస్థితులలో ముస్లిం సమాజం అల్లాహ్ తరపునుంచి అవతరించిన దాన్ని ప్రచారం చేసే పని చేయకపోతే, ముస్లిం సమాజానికున్న ఉమ్మతె ముహమ్మదీ అనే స్థాయి కూడా సంశయాత్మకం అయిపోయే ప్రమాదం ఉంది.

## 15. నవీన శకం – నూతన అవకాశాలు

ప్రపంచ రాజకీయ చరిత్రను రెండు శకాలుగా విభజించవచ్చు. అవి జాతీయ రాజ్యాల ఆవిర్భావానికి పూర్వం (pre- nation state age), జాతీయ రాజ్యాల ఆవిర్భావ అనంతరం (post- nation state age). పూర్వ రాజకీయ యుగంలో ఒక దేశం బలవంతంగా విభిన్న దేశాలను స్వాధీనం చేసుకుని, తమ సామ్రాజ్యాన్ని స్థాపించుకోవడం సాధ్యమయ్యేది. ఉదాహరణకు బైజాన్టైన్ ఎంపైర్, సాసానియా ఎంపైర్, ఒట్టోమన్ ఎంపైర్, సోవిటి ఎంపైర్, బ్రిటీష్ ఎంపైర్ లాంటి మున్నగునవి.

కానీ నేడు ప్రపంచం పోస్టునేషన్ స్టేట్ శకంలో నడుస్తుంది. ప్రాచీన విధానపు సామ్రాజ్య స్థాపన నేడు అసాధ్యం అవుతుంది. నేడు ఏ దేశమైనా ప్రాచీన రకపు ఎంపైర్ను స్థాపించాలనుకుంటే అది ఎన్నటికీ సాధ్యపడని ఒక కాలాతీత చర్య (anachronism) అవుతుంది.

ప్రతి చీకటి తర్వాత ఒక కొత్త వెలుగు ఉదయించడం ప్రకృతి నియమం. అంటే, ఒక అవకాశం ముగిసిపోయాక మరో పెద్దదైన, శ్రేష్టమైన అవకాశం ఉనికిలోకి వస్తుంది. పైన చర్చించిన వ్యవహారంలోనూ ఇలాగే జరిగింది. నిస్సందేహంగా 21వ శతాబ్దంలో రాజకీయపరంగా సొంత సామ్రాజ్యాన్ని నిర్మించడం అసాధ్యం అయ్యింది. కానీ ప్రకృతి నియమానుసారం మరో శ్రేష్టమైన అవకాశం సరిగ్గా అదే శతాబ్దంలో జనించింది. ఈ మరో అవకాశం ఆధునిక కమ్యూనికేషన్ ద్వారా లభించింది. ఈ మోడరన్ కమ్యూనికేషన్, ప్రపంచంలో "పొలిటికల్ ఎంపైర్" స్థానంలో "ఎలక్ట్రానిక్ ఎంపైర్" ను నిర్మించడం సుసాధ్యం చేసింది. ఈ ఎలక్ట్రానిక్ ఎంపైర్ నిస్సందేహంగా విస్తీర్ణపరంగానూ, లక్ష్యాన్ని సాధించడం పరంగాను ప్రాచీన ఎంపైర్ కన్నా వెయ్యి రెట్లు పెద్దది.

ఏ జాతి వద్దైతే మనిషి కి కావలసిన జీవన సిద్ధాంతం లేదా ఐడియాలజీ ఉందో, ఆ జాతి

మాత్రమే ఈ ఆధునిక యుగపు ఎలక్ట్రానిక్ ఎంపైర్ ని నిర్మించగలదు. ఇస్లాం, నిస్సందేహంగా సురక్షితంగా ఉన్న ఏకైక దైవ గ్రంథమైన ఖురాన్ ఆధారిత ఒక శాశ్వత ఐడియాలజీ. ఈ ఖురాన్ ఆధారితమైన ఇస్లామిక్ ఐడియాలజీను పునికి పుచ్చుకునే 21వ శతాబ్దంలో తమ ఎలక్ట్రానిక్ ఎంపైర్ను స్థాపించే అవకాశం సర్వసాధారణంగా ముస్లిం సమాజానికీ, ప్రత్యేకించి టర్కీ వారికి దొరికింది.

ప్రాచీన కాలంలో పొలిటికల్ ఎంపైర్ ఆధిపత్యాన్ని పొందేందుకు పనికొచ్చేది. కానీ ఆధునిక ఎలక్ట్రానిక్ ఎంపైర్ భగవత్ ఆశీర్వాదాన్ని (blessing) సర్వసాధారణం చేయడానికి ఉద్దేశించబడింది. ప్రాచీన పొలిటికల్ ఎంపైర్ లాగేసుకునే గుణం (taking spirit) కలిగి ఉండేది. ప్రస్తుత ఎలక్ట్రానిక్ ఎంపైర్ ఇచ్చే గుణం (giving spirit) కలిగి ఉంది.

మనిషికి ఏదైతే అత్యంత అవసరమో, దాన్ని అందించే ఏకైక గ్రంథం ఖురాన్. మనిషికి అత్యంత అవసరమైనది భగవంతుని సృష్టి ప్రణాళిక (creation plan of God) దానిని అర్థం చేసుకోకుండా ఏ వ్యక్తి అయినా లేదా జాతైనా తన జీవితానికి అనువైన ప్రణాళికను తయారు చేసుకోలేదు. మనిషి ఆ సృష్టి ప్రణాళికను అర్థం చేసుకునేందుకుగాను ఈ ఆకాశం క్రింద కేవలం ఒకే ఒక్క సురక్షితమైన, ప్రామాణికమైన పుస్తకం ఉంది. నిస్సందేహంగా ఆ గ్రంథం ఖురాన్. ఇస్తాంబుల్ లోని మ్యూజియంలో ఉస్మాని పరిపాలన కాలానికి చెందిన ఖురాన్, ముద్రణ యుగానికి పూర్వం సందేశ కార్యానికి ఖురానే అన్నిటికంటే పెద్ద మార్గమైందన్న విషయాన్ని గుర్తు చేస్తుంది. నేడు ముద్రణ యుగంలో కూడా మరింత అధికంగా సందేశ కార్యానికి ఖురానే గొప్ప మార్గము.

## 16. టర్కీ కి చెందిన ఇస్లాం చరిత్ర

ఇస్లాంపూర్వం టర్కీ వాసులలో మెజారిటీ ప్రజలు క్రైస్తవాన్ని (Christianity) నమ్మేవారు. క్రీస్తుశకం ఏడవ శతాబ్దం నెలలో అక్కడ ఇస్లాం ప్రవేశించింది. దాని తర్వాత నిరంతరాయంగా ఇస్లాం పురోగతి చెందింది. టర్కీ జనాభాలో నేడు ముస్లింల సంఖ్య దాదాపు 99 శాతం ఉంది.

ఒక శక్తివంతమైన ముస్లిం రాజ్యం స్థాపించబడే వరకు ఇస్లాం, ముస్లింలు అక్కడ

స్థిరపడుతూ పోయారు. దానిని ఉస్మానియా సామ్రాజ్యం (Ottoman Empire) అనటం జరుగుతుంది. ఈ సామ్రాజ్యం క్రీస్తు శకం 1299లో స్థాపితమై 1924 వరకూ కొనసాగింది. ఉస్మాని సామ్రాజ్యం తన ఉచ్చ స్థితిలో ఉన్నప్పుడు ఆసియా, ఐరోపాలోని పన్నెండు దేశాలు ఉండేవి. ఇస్తాంబుల్ను 1453లో ఉస్మాని పాలకుడైన సుల్తాన్ ముహమ్మద్ ఫాతేహ్ (మరణం 1481) జయించాడు. ఆ కాలంలో దాని పేరు ఖుస్తుంతునియాగా ఉండేది. ఆ తర్వాత అది ఇస్తాంబుల్ పేరుతో ఉస్మాని సామ్రాజ్యపు రాజధాని అయ్యింది.

ప్రాచీన కాలం కరవాల ఆధారిత రాజకీయ యుగం. ఆ కాలంలో ఏ మిషన్నైనా శక్తివంతంగా కొనసాగించడానికి బలమైన రాజకీయ పునాది అవసరమయ్యేది. ఉస్మాని సామ్రాజ్యం ఇస్లామీ మిషన్ కు ఇదే బలమైన రాజకీయ పునాదిని అందించింది. ఇలాంటి శక్తివంతమైన రాజకీయ పునాది లేకుండా ప్రాచీన కాలంలో ఇస్లాం ప్రాచుర్యం సాధ్యమయ్యేది కాదు. ఉస్మాని తుర్కులు కొంత కాలం వరకూ కేవలం టర్కీకు మాత్రమే కాకుండా, ముస్లిం ప్రపంచపు పెద్ద భూభాగానికి రాజకీయ ఆధిపత్యపు ఇదే పునాదిని అందించారు. ఈ నేపథ్యంలో ఉస్మాని సామ్రాజ్యం సాధించిన విజయం నిరాకరించరానిది. కానీ 20వ శతాబ్దంలో ప్రపంచ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. కొత్తగా నెలకొన్న పరిస్థితుల ప్రకారం రాజకీయ పాత్ర ద్వితీయం (secondary) అయ్యింది. నేడు టర్కీలో ఇస్లాం ఉన్నతి కోసం రాజకీయతర రంగంలో ఒక బలమైన నిర్మాణాత్మక పునాది అవసరం అయ్యింది.

ప్రాచీన కాలం రాజకీయ అధికారిక కాలం. ప్రస్తుత కాలం దానికి బదులుగా సంస్థల కాలం. అంటే, రాజకీయేతర రంగాలలో శాంతియుత సంస్థల (institutions) ను నిర్మించే కాలం. ఉదాహరణకు విద్యా, జర్నలిజం, సామాజిక అభివృద్ధి సంస్థలు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో వినియోగం, వగైరా... ఆధునిక యుగపు అవకాశాలను వినియోగించుకోవడంలో దిగజారిన రాజకీయ వ్యవస్థ ఒక అడ్డంకి అవుతుంది. అతా తుర్కుకు చెందిన కమాలిజం దాని వాస్తవికత రీత్యా ఇదే స్వభావం కలిగిన ఒక ఆపరేషన్. దాని పరిణామంగా టర్కీలో పారదర్శకత (openness) కు చెందిన కొత్త దశ వచ్చింది. కొత్త అవకాశాలను సద్వినియోగం చేస్తూ ఇస్లాముకు రాజకీయేతర రంగంలో ఒక బలమైన పునాది నిర్మించడం సుసాధ్యమైంది.

అతా తుర్కు దశ తర్వాత టర్కీలో కొత్త యుగపు అవకాశాలను ఇస్లాం, ముస్లింలకు అనుకూలంగా సక్రమంగా వినియోగించుకోవాలని భావించే మార్గ నిర్దేశకులు జన్మించారు. పైన చెప్పబడినట్టు, ఈ ఆధునిక టర్కీ నిర్దేశకులలో బదీఉజ్జమాన్ సయ్యీద్ అన్ నూర్సీకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ఆధునిక టర్కీ నిర్మాణంలో ఆయన ప్రముఖ భాగాన్ని కలిగి ఉన్నారు.

బదీఉజ్జమాన్ సయ్యీద్ అన్ నూర్సీ క్రీ.శ. 1876లో జన్మించారు. 1960లో మరణించారు. ఆయన పాక్షికంగా రాజకీయాల్లో పాల్గొన్నారు. కానీ అతి తక్కువ వ్యవధిలోనే ఆయనకు రాజకీయ దుర్మార్గం అవ్వటం చేత ఆయన ''నేను సైతాను, రాజకీయాల బారి నుండి అల్లాహ్ శరణు కోరుతున్నాను'' అని పలుకుతూ రాజకీయాలకు స్వస్తి చెప్పారు.

సయీద్ అన్ నూర్సీ ఉద్యమంను ''నూర్ తెహ్రీక్'' అనడం జరుగుతుంది. శాంతియుత వాతావరణంలో రాజకీయ రహితంగా పని చేయడం ఆయన పద్ధతి. ఈ విధంగా పనిచేసే ఆయన ముస్లింలకు మహోన్నత స్థాయికి చేర్చాలి అనుకునేవారు. ఆయన ఆధునిక కాలంలో ముస్లింల పునరుద్ధరణకు నడుం కట్టిన వ్యక్తి. సయీద్ అన్ నూర్సీ జీవిత గాధను రాసిన వ్యక్తి ''నూర్సీ మిషన్ ఇస్లాంనాగరికతఅపునర్నిర్మాణం(rebuilding of Islamic civilization). నేడు సయ్యీద్ అన్ నూర్సీని అనుసరించే వారి సంఖ్య మిలియన్లలో ఉంటుంది'' అని తెలియజేశాడు.

Said Nursi (1876-1960), the most influential Islamic scholar in modern Turkish history, is the inspiration behind the hugely popular Nur movement. Guided by his masterwork, the Risale-i Nur, Nursi%µ%s followers shun political ambition, focusing instead on a revival of personal faith through study, self-reform and service of others. Nursi lived through the upheavals that led to the establishement of a vigorously secular Turkish republic in place of the dismembered Ottoman caliphate. Nursi was educated through the medrese system in the tradional Islamic disciplines but also mastered modern Western philo-

sophical and scientific ideas in order to address the challenges Muslims face now. In some ways the Risale-i Nur functions as an interpretation of the Quran for the contemporary world, millions within and outside Turkey have found solace in the interpretation.

(www.oxcis.ac.uk/publication/said-nursi)

## 17. టర్కీ ఆధునిక పాత్ర

Turkey: second phase of shahaba mission

పైన చెప్పబడినట్టు మే 2012 మొదటి వారంలో ఒక ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ జరిగింది. దాని ఆహ్వానం మేరకు నేను టర్కీకి ప్రయాణం చేశాను. ఒక వారం రోజులు అక్కడే గడిపినప్పుడు నేను టర్కీలో వివిధ చారిత్రక ప్రదేశాలను చూశాను. హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారీ సమాధి వాటిలో ఒకటి. అది ఇస్తాంబుల్లో ఉంది. దానితోపాటు నేడు ఒక పెద్ద కాంప్లెక్స్ నిర్మించడం జరిగింది.

03 మే 2012లో నేను ఆ సమాధిని సందర్శించాను. ఆ సమయంలో నా ధ్యాస దాని చరిత్ర గురించి ఆలోచించడంలో పడింది. అప్పుడు నా ఆలోచన ఎలా ఉందంటే- అబు అయ్యూబ్ అన్సారీ ఒక సహాబి. ఆయన మదీనాలో జన్మించారు. ఇస్లాం రుషీశ్వరుడితో పాటు ఆయన కూడా రుషీశ్వరుడి మిషన్లో పాల్గొన్నారు. ఒక సందేశాత్మక ప్రయాణంలో హి.శ.52లో టర్కీ చేరుకున్నారు. ఆ సమయంలో ఆయన వయసు దాదాపు 80 ఏళ్లు. అక్కడికి చేరుకొని తీవ్ర అనారోగ్య స్థితిలో చనిపోయారు. ఆయనను ఖుస్తుంతునియాలో సమాధి చేయడం జరిగింది. ఖుస్తుంతునియాకు ఉన్న ప్రస్తుత పేరు ఇస్తాంబుల్. టర్కీలో చాలామంది ఋషీశ్వరుని సహచరుల సమాధులు ఉన్నాయి. వాటిలో ఒకటి అబు అయ్యూబ్ అన్సారీ సమాధి.

నేనింకా ఇలా ఆలోచిస్తూ పోయాను. అబూ అయ్యూబ్ అన్సారీ తో పాటు ఇతర సహాబాలు కూడా అరబ్లో జన్మించారు. ఆ తర్వాత వారు కష్టతరమైన ప్రయాణం చేసి టర్కీ చేరుకున్నారు. తుదకు అక్కడి భూమిలోనే ఖననమయ్యారు. ఇది ఆలోచిస్తుండగా నాకు హుదైబియా

ఒప్పందమప్పుడు జరిగిన ఒక చారిత్రక సంఘటన జ్ఞాపకం వచ్చింది. ఇస్లాం రుషీశ్వరుడైన ముహమ్మద్ ఒక సందర్భంలో తన సహచరులతో ప్రసంగిస్తూ ఇలా అన్నారు.

**"ఓ ప్రజలారా! అల్లాహ్ నన్ను విశ్వకారుణ్యంగా చేసి పంపాడు. మీరు నా నుండి దీనిని పూర్తి మానవులకు చేరవేయండి." -ఇబ్నె హిషామ్, 2వ భాగం, పే.నెం 606**

ఆ తర్వాత ఆయన తన కొంతమంది సంచరులను ఆ కాలపు రాజుల వద్దకు సందేశ ఉత్తరాలను ఇచ్చి పంపారు. ఆ తర్వాత హజ్జతుల్ విదా (వీడ్కోలు హజ్) అప్పుడు "యౌమున్నహర్ (ఖుర్బానీ పండుగ నాడు)" ఒక సాధారణ ప్రకటన చేశారు.

**"నేను మీకు దేవుని సందేశాన్ని చేరవేశాను. కాబట్టి ఇక్కడ ఉన్న వాళ్ళు ఈ సందేశం ఎవరికి అయితే చేరలేదో వారి దాకా చేర్చండి." -ముస్నద్ అహ్మద్ 20637**

ఇస్లాం ప్రవక్త చేసిన ఈ నిర్దేశన ప్రకారం ఆయన సహచరులు అరబ్ నుండి వెడలే చుట్టూ పక్కల దేశాలలో ప్రవక్త సందేశాన్ని చేరవేయసాగారు. కానీ అది అదంతా మాడ్రన్ కమ్యూనికేషన్ కు ముందు కాలంలో జరిగింది. అందువల్ల ఒక పరిమితికి చేరుకున్నాక వారి దావతీ (సందేశ) బీడారు ఆగిపోయింది. సమస్త మానవాళికి సందేశాన్ని అందించాలనే ప్రవక్త మిషన్ సహజంగానే నెరవేరలేదు.

ఈ వ్యవహారాని (misson) కి సంబంధించిన ఒక సూచనాత్మక ఉదాహరణ ఉఖ్బ బిన్ నాఫె అల్ తాబయీ (మరణం హి.శ. 63) కి సంబంధించినది. ఆయన ఒక బృందంతో పాటు నడుస్తూ ఆఫ్రికా పశ్చిమ తీరానికి చేరుకున్నారు. అక్కడ ఆయన ఎదుట అట్లాంటిక్ సముద్రం అవరోధంగా మారింది. అక్కడ ఆయన గుర్రపు స్వారీ చేస్తూ ఈ చారిత్రాత్మక వాక్యాలను చెప్పాడు.

"ఓ దేవా! ఒకవేళ ఈ సముద్రం లేకపోయి ఉండింటే, నీ మార్గంలో సందేశ రాయబారినై ఖచ్చితంగా దేశాల్లో మరింత ముందుకు వెళ్తాను. నిన్ను కాదని ఇంకొకరి ఆరాధన జరగనంతవరకూ చొచ్చుకు పోతాను." -అల్ కామిల్ ఫిల్ తారిక్, భాగం. 3, పే.నెం. 206

ఇస్తాంబుల్ లో నేను సహాబి సమాధి ఎదుట నుంచున్నప్పుడు, ఈ చరిత్ర ఆసాంతం నా మనసులో తాజా అయ్యింది. దావతీ మిషన్ నిమిత్తం టర్కీ చేరుకొని, ఇక్కడి నేలలో

ఖననమైన ఇస్లాం రుషీశ్వరుడి సహచరులు మౌనభాషలో నాతో అకస్మాత్తుగా ఇలా మాట్లాడినట్టు అనిపించింది.

“ఓ ముహమ్మద్ అనుచర సమాజమా! మీరు ఎక్కడ ఉన్నారు? లేవండి, ప్రవక్త ముహమ్మద్ మిషన్ను పూర్తి చేయండి. సమాచార యుగానికి పూర్వం (pre- communication age) లో మేము ప్రవక్త మిషన్ ఇక్కడ దాకా చేర్చాము. ఇప్పుడు మీరు కమ్యూనికేషన్ యుగం (post- communication age) లో ఉన్నారు. మీరు నిలబడి ఆధునిక అవకాశాలను వినియోగిస్తూ భూమిపై చివరి సరిహద్దు వరకూ ప్రవక్త సందేశ మిషన్ను చేరవేయండి.”

## 18. ప్రవక్త మిషన్

ప్రవక్త మిషన్ ఏమిటన్నది అన్న ప్రశ్నకు సమాధానం ఖురాన్లో సూరె బఖరా లోని 213వ వాక్యంలో “ఇంజార్ వ తబ్షీర్ (హెచ్చరిక - శుభవార్త)” అని తెలపడం జరిగింది. అనగా, భగవంతుని సృష్టి ప్రణాళిక గురించి ప్రపంచంలోని స్త్రీ పురుషులందరికీ తెలియజేయడం. ఎందుకంటే ప్రళయ దినాన హషర్ మైదానంలో జనాలందరూ హాజరైనప్పుడు, వారు భగవంతుని సమక్షంలో మాకు ఈ సృష్టి ప్రణాళిక గురించి తెలియనే లేదు అని ఒక్కడు కూడా అనే అవకాశం ఉండకూడదు. దైవ దౌత్య మిషన్ కు చెందిన ఈ వాస్తవాన్ని ఖురాన్లో ఈ పదాలలో తెలపడం జరిగింది.

**మేము వారిని శుభవార్తలు వినిపించే, హెచ్చరించే ప్రవక్తలుగా చేసి పంపాము - ప్రవక్తలు వచ్చిన తరువాత అల్లాహ్కు వ్యతిరేకంగా వాదించటానికి ప్రజల వద్ద ఏ ఆధారమూ మిగలకూడదని (మేమిలా చేశాము). అల్లాహ్ యే సర్వాధిక్యుడు, మహావివేకి.**

**-ఖురాన్ 4 : 165**

They were messengers, bearing good news and giving warning, so that mankind would have no excuse before God.

భౌగోళికంగా టర్కీ చాలా విచిత్రమైన స్థానాన్ని కలిగి ఉంది. దాని సగ భాగం ఆసియాలో ఉంటే మిగతా సగ భాగం ఐరోపాలో ఉంది. ఈ విధంగా టర్కీ తూర్పు పశ్చిమాల నడుమ ఒక వారధిగా ఉంది.

Turkey is like a geographical bridge between East and West

టర్కీకి చెందిన ఈ భౌగోళిక స్థానం స్పష్టంగా భగవంతుని సృష్టి ప్రణాళిక కు చెందిన ఒక మౌన ప్రకటన. తూర్పు నుండి దైవ దౌత్య వివేచనాన్ని (prophetic wisdom) తీసుకుని దానిని పాశ్చాత్య దేశాలకు చేరవేయాలని దేవుడు టర్కీని ఎన్నుకున్నాడు.

ప్రాచీన కాలంలో టర్కీ, బైజాంటైన్ ఎంపైర్ (Byzantine Empire), ఒట్టోమన్ ఎంపైర్ (Ottoman Empire) అనే రెండు గొప్ప సామ్రాజ్యాలకు కేంద్రంగా ఉండింది. ఈ ప్రత్యేక చరిత్ర నేపథ్యంలో టర్కీలో అత్యధిక చారిత్రక స్మారకాలు ఉన్నాయి. అవి పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. నేటి కాలంలో ప్రయాణం, కమ్యూనికేషన్ మూలంగా ఒక కొత్త వ్యక్తికరణ ఉనికిలోకి వచ్చింది. దానినే ఇంటర్నేషనల్ టూరిజం (international tourism) అనడం జరుగుతుంది. టర్కీ ఈ నేపథ్యంలో కొన్ని ప్రముఖ పర్యాటక దేశాల సరసన నిలుస్తుంది. ఇక్కడ అతి పెద్ద సంఖ్యలో పర్యాటకులు నిరంతరాయంగా వస్తుంటారు. 2011 టర్కీలో ప్రపంచ నలు దిక్కుల నుండి వచ్చే పర్యాటకుల సంఖ్య 31 మిలియన్ల కంటే అధికంగా ఉండింది. టర్కీ కి విచ్చేసే ఈ ప్రజలు సెక్యులర్ పరిభాషలో టూరిస్ట్ అనబడతారు. కానీ ఇస్లామీ పరిభాష ప్రకారం వారు 'సందేశ గ్రహీతలు'. ఆ పర్యాటకులలోని ప్రతి స్త్రీ పురుషులు, ఇస్లాం ప్రవక్త మహమ్మద్ సందేశం వారికి అర్థమయ్యే భాషలో తెలియజేయబడాల్సిన అవసరార్థులు.

ఈ పర్యాటకుల గురించి "సందేశా గ్రహీత స్వయంగా సందేశ దాత గుమ్మం వద్ద నిలబడి తలుపు తడుతూ, మీ వద్ద ప్రవక్త తెచ్చిన దేవుని వాక్యం ఉంది. నేను మీ గుమ్మంలో నుంచొని ఉన్నాను. ఆ వాక్యాన్ని మాకు ప్రసాదించండి" అని విన్నవించు కుంటున్నాడని చెప్పడం సరైనది.

We are here. Give us the worth of God you have received from the prophet of Islam.

క్రీ.శ. 7వ శతాబ్దంలో పాక్షికంగా, పరిమిత స్థాయిలో ఉనికిలోకి వచ్చిన పరిస్థితులే, సరిగ్గా క్రీ.శ. 21వ శతాబ్దంలో వాటి స్వభావం రిత్యా అత్యధిక స్థాయిలో జనించాయని

చెప్పవచ్చు. ఈ పరిస్థితులు ఒక సందేశ అవకాశ (dawah opportunity) స్థాయిని కలిగి ఉన్నాయి. ఎలాగైతే క్రీ.శ. 7వ శతాబ్దంలో ప్రవక్త, ప్రవక్త సహచరులు వాటిని సందేశ కార్యం కోసం వినియోగించుకున్నారో, అలాగే నేటి ముస్లిం సమాజం కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

ఇస్లాం ప్రవక్త క్రీ.శ. 610లో తన మిషన్ను మొదలు పెట్టారు. ఆ సమయంలో మక్కా దైవేతర ఆరాధన కల్చర్కు కేంద్రంగా ఉండింది. దానిలో దైవేతర ఆరాధన ఎంతలా జరిగేదంటే, ప్రస్తుతం ఉన్న కావాలో కూడా ఎన్నో వందల విగ్రహాలు ఉండేవి. ఈ దైవేతర అరాధన కల్చర్ ఆధారంగా అరబ్లోని విభిన్న ప్రదేశాల ప్రజలు మక్కాకు విచ్చేసేవారు. నేటి పరిభాషలో చెప్పాలంటే, మక్కా దైవేతర ఆరాధన కేంద్రమైన నేపథ్యంలో అరబుల్లో ఒక విధమైన మతపరమైన పర్యాటకం (religious tourism) ఉనికిలోకి వచ్చింది. ఈ మత పర్యాటకులకు మక్కా సమావేశ కేంద్రంగా మారింది.

ఈ సమావేశాలు వాటి అసలు స్వభావ రిత్యా దైవేతర ఆరాధన సమావేశాలు. కానీ, దీనితోపాటు ఈ సమావేశాలకు హాజరయ్యే ప్రజలు ఇస్లాం ప్రవక్త సందేశాత్మక మిషన్ కు చెందిన శ్రోతల (audiance) స్థాయిని కలిగి ఉన్నారు. ప్రాచీన మక్కాలో ప్రవక్త, ప్రవక్త సహచరులు ప్రతిరోజు వారి సమావేశాలకు వెళ్లేవారు. వారికి ఖురాన్ వినిపించి సత్య ధర్మ సందేశాన్ని చేరవేసేవారు. అందుకుగాను ప్రవక్త సహచరులనును ‘‘ముఖ్రి (సందేశ హరుడు)’’ అనడం జరిగేది. అంటే కు

ఖురాన్ చదివి వినిపించేవారు అని అర్థం. ఈ విధంగా మక్కాలో ఉంటూ అన్నీ అరబ్ తెగల వారికి ఇస్లాం ప్రవక్త ద్వారా వచ్చిన దైవిక సందేశం చేర్చడం సుసాధ్యమైంది.

ఇదంతా ప్రింటింగ్ ప్రెస్ యుగం కంటే ముందు నాటి మాట. ఆ సమయంలో కేవలం దైవవాణినీ కంఠస్థం చేసుకుని, దానిని జనాల ముందు చదివి వినిపించడం మాత్రమే సాధ్యమయ్యేది. కానీ నేడు ఈ నిఖిల జగతిలో ప్రింటింగ్ ప్రెస్ యుగం వచ్చేసింది. కాబట్టి నేడు ఖురాన్ ను లేదా దాని అనువాదాన్ని పుస్తక రూపంలో తీర్చిదిద్ది దానిని ముద్రిత రూపంలో అందజేయడం కూడా సాధ్యమైంది. క్రీ.శ. 7వ శతాబ్దపు సందేశ దాతలు పాఠకులుగా మారి సందేశ కార్యం నిర్వర్తిస్తే, 21వ శతాబ్దపు సందేశ దాతలు ఖురాన్ డిస్ట్రిబ్యూటర్స్ గా

మారి ఈ దైవ దౌత్యపు మిషన్ కొనసాగించాలి. ప్రపంచంలో ఒక సైద్ధాంతిక నాయకుడు హోదాను కలిగి ఉండడం అన్నిటికన్నా గొప్ప సంతోషకర విషయం. ప్రస్తుత కాలంలో ముస్లిం సమాజానికి సైద్ధాంతిక నాయకత్వ హోదాను కలిగించే పని కేవలం సందేశ కార్యమే.

ఇస్లాం ప్రవక్త మిషన్ కూడా సందేశ కార్యమే. ఈ మిషన్ భవిష్యత్తు గురించి ఒక భవిష్యవాణి హదీసుల్లో వివరించడం జరిగింది.

**భూమిపై ఉన్న ప్రతి గుడారం లేదా భవనంలో అల్లాహ్, ఇస్లాం కలిమను (వాక్యాన్ని) చేరవేస్తాడు. -ముస్నద్ అహ్మద్: 24215**

పై హదీసులో ఒక కాలం రానున్నదని, అందులో ఇస్లాం సందేశం పూర్తి ప్రపంచంలో నివసిస్తున్న ప్రతి స్త్రీ పురుషుల వరకు చేరుతుందని భవిష్యవాణిగా తెలపడం జరిగింది. కలిమా ప్రవేశించే ఈ సంఘటన ఏ హేతువు లేకుండా అనిర్వచనీయంగా జరుగుతుందని దీనర్థం కాదు. ప్రకృతి నియమాల ప్రకారం ఈ జగతిలో ప్రతి సంఘటన ఏదో ఒక హేతువు ఆధారంగానే జరుగుతుంది. పైన ప్రస్తావించినా కలిమ ప్రవేశించే సంఘటనలోనూ ఇదే జరగనుంది. ఈ సంఘటన నిస్సందేహంగా ఒక ప్రవేశ పెట్టే వాడి ద్వారానే జరుగుతుంది. అంతేగాని అదేదో అనిర్వచనీయ విధానంలో కాదు.

ఈ హదీసులో భవిష్యవాణి రూపంలో చెప్పబడింది ఈ కమ్యూనికేషన్ యుగం (age of communication) గురించే. పై హదీస్ కు అర్థం ఏమిటంటే, తరువాతి చరిత్రలో విశ్వాసులకు గ్లోబల్ కమ్యూనికేషన్ సాధనాలు అందుబాటులోకి వస్తాయి. వాటిని వినియోగిస్తూ వారు ఇదివరకు కేవలం ప్రాంతీయ పరిధిలోనే సాగిన ఇస్లాం సందేశం, విశ్వ వ్యాప్తంగా చేరవేయడం సుసాధ్యం అవుతుంది. మేము దావా ఎంపైర్ అని నామకరణం చేసింది దీనినే.

## 19. ప్రవక్త సోదరులు (ఇఖ్వానె రసూల్)

ఈ కమ్యూనికేషన్ యుగంలో కలిమాను ప్రవేశపెట్టే పాత్రను పోషించేది ఎవరు అనేది ఇప్పుడున్న ప్రశ్న. దాని సమాధానం ఒక హదీసులో లభిస్తుంది.

మనం నా సోదరులను చూడాలని నేను కోరుకుంటున్నాను. సహచరులుఇలా అన్నారు-

**ఓ ప్రవక్తా! మేము మీ సోదరులం కామా అన్నారు. దానికి సమాధానంగా ప్రవక్త వారు మీరు నా అస్హాబ్ (సహచరులు) అన్నారు. నా సోదరులు ఇంతవరకు రాలేదు. వారు భవిష్యత్తులో వస్తారు. -సహీహ్ ముస్లిం, 249**

పై రెండు హదీసుల పై యోచన చేయడం ద్వారా తెలిసిందేమిటంటే, ప్రవక్త సహచరుల (అస్హాబె రసూల్), ప్రవక్త సోదరుల (ఇఖ్వానె రసూల్) మిషన్ ఒక్కటే అయినప్పటికీ వారి వారి కాలాలలో వ్యత్యాసం ఉంటుంది. ఇరువురి మిషన్ సందేశ కార్యం. తేడా ఏమిటంటే, ప్రవక్త సహచరులు దావా పనిని కమ్యూనికేషన్ యుగానికి పూర్వం (pre- communication age) నిర్వర్తించారు. ప్రవక్త సోదరులు ఈ పనిని కమ్యూనికేషన్ యుగం (post communication age) లో నిర్వర్తిస్తారు.

ప్రవక్త సహచరులను ఖురాన్లో 3:110 ప్రకారం శ్రేష్ట సమాజం అనడం జరిగింది. శ్రేష్ట సమాజం గురించి ఉమర్ ఫరూక్ గారి ఉల్లేఖనం ఈ క్రింది వాక్యాలలో నకలు చేయడం జరిగింది.

**ఓ ప్రజలారా! ఏ వ్యక్తి అయితే శ్రేష్ట సమాజంలో ఉండదల్చుకున్నాడో, అతను ఈ విషయంలో అల్లాహ్ విధించిన షరతులు పూర్తి చేయాలి. -తఫ్సీరె తబరీ 7/102**

మరో ఉల్లేఖనంలో ఈ పదాలు వచ్చాయి.

**ఏ వ్యక్తి అయితే వారి మాదిరి పని చేస్తాడో, అతను వారిలోని వాడిగానే పరిగణించబడతాడు. -తఫ్సీరె ఖుర్తుబి 4/170.**

పై రెండు లేఖనాల వివరణ ఏమిటంటే, శ్రేష్ట సమాజం లేదా ప్రవక్త సహచరులు అనేవి ఏవో అనిర్వచనీయ బిరుదులు కావు. ఇది వాస్తవానికి ఒక పాత్రకు సంబంధించిన అంశాలు. ఆ పాత్ర సందేశాత్మక పాత్ర. ప్రాచీన కాలంలో సందేశ రోల్ నిర్వర్తించిన ఫలితంగా ప్రవక్త సహచరులు సహబాలనే స్థాయిని పొందారు. అదేవిధంగా తర్వాతి కాలంలో ఏ ప్రజలు అయితే సందేశాత్మక పాత్ర నిర్వర్తిస్తారో వారికి ప్రవక్త సోదరులు లేదా ఇఖ్వానె రసూల్ అనే స్థాయి లభిస్తుంది. ప్రవక్త సహచరులు, ప్రవక్త సోదరులు అనే రెండు కూడా చారిత్రాత్మక పాత్రలు. అంతేకానీ అవేవో అనిర్వచనీయ బిరుదులు (titles) కావు.

టర్కీకు ఉన్న విలక్షణమైన ప్రత్యేకతల రీత్యా, టర్కీ వాసులకు ఎలాంటి సంభావ్య అవకాశాలు ఉన్నాయంటే తుర్కులు వాటిని వినియోగించుకొని ఇస్లాం చరిత్రలో, హదీసులో చెప్పబడిన ఇఖ్వానె రసూల్ అనే పాత్రను పోషించవచ్చు. ఈ విషయంలో ఇతర ప్రాంతాల ముస్లింలు కూడా వారికి చేయూత నివ్వగలరు. కానీ ప్రకృతి నియమాల రిత్యా దాదాపు ఒక బృందానికి నాయకత్వ పాత్ర (leading rol) నిర్ణీతమైంది. ఇతర బృందాలకు మద్దతు పాత్ర (supporting rol) నిర్ణయించబడింది.

టర్కీకి  ఉన్న విలక్షణమైన ప్రత్యేకతలలో ఒక ప్రత్యేకత ఏమిటంటే, టర్కీ భూమిలో చాలామంది సహబాల సమాధులు ఉన్నాయి. ఈ ప్రవక్త సహచర్లు మౌన భాషలో టర్కీ వాసులకు ఇలా సందేశం ఇస్తున్నారు. "క్రీస్తుశకం ఏడో శతాబ్దంలో దావతి బీడారు ఇక్కడికి వచ్చి ఆగిపోయింది. ఇప్పుడు మీరు 21 శతాబ్దంలో ఉన్నారు. మీరు కొత్త పరిస్థితులు, కొత్త వనరుల ద్వారా ఈ సందేశాత్మక ప్రయాణాన్ని ముందుకు సాగించాలి. ఎంతవరకంటే ప్రవక్త హదీసులో తెలపబడిన భవిష్యవాణి ప్రకారం సత్య ధర్మ వాక్కును ప్రతి గూటికి ప్రతి గృహానికి చేరేవరకు ఆ ప్రయాణం సాగాలి. ఇఖ్వానె రసూల్ పాత్ర ఇదే. సాగే వారు ముందుకు సాగిపోవాలని, దైవదూతల రికార్డుల్లో ఇఖ్వానె రసూల్ స్థాయిలో నమోదు అవ్వాలని భవిష్యత్తు ఎదురుచూస్తుంది.

టర్కీలో ఖననమైన సహబాలు ఇంకిలా మౌన భాషలో పిలుపు ఇస్తున్నారు. "ఓ టర్కీ వాసులారా! మీరు మళ్లీ లేవండి. ప్రవక్త సందేశ మిషన్ ను దాని పరిపూర్ణత వరకు చేరవేయండి. మళ్లీ ఆ సమయం రానున్నది. అప్పుడు హర్షర్ మైదానంలో మరోసారి పిలుపునిచ్చే దైవదూత ఎవరి గురించి అయితే ప్రవక్త వారు భవిష్యవాణి  తెలిపారో, వారు రావాలని పిలుపునిస్తాడు. అప్పుడు మనిషి జన్మెత్తిన ప్రతి  ఒక్కరూ అసూయతో నిండిన చూపుతో చూస్తూ ఇలా అనుకుంటారు. సందేశ కార్యం నెరవేర్చి ఇఖ్వానె రసూల్ హోదా పొందిన వారు ఎంత అదృష్టవంతులు.

## 20. సంగ్రహ పాత్ర (ఇజ్తెహాది రోల్)

ఆధునిక టర్కీ కి నిర్ణీతమైన సందేశాత్మక పాత్ర గురించి ఏ 'ఆకాశవాణి' వినిపించదు. ఈ విధమైన పాత్ర 'సంగ్రహణా' పూర్వమైనది. అందువల్ల ఇది ఎల్లవేళలా పరిశోధన ద్వారానే

తెలుస్తుంది. ప్రారంభ కాలంలో యస్రిబ్ (మదీనా) కు ఒక మహత్తరమైన సందేశాత్మక పాత్ర నిర్ణయించబడి ఉండేది. కానీ మదీనా వాసులకు దాని గురించి అవగాహన ఉండేది కాదు. ఇస్లాం ప్రవక్త మహమ్మద్ కు దైవవాణి ద్వారా దాని గురించిన సమాచారం ఇవ్వడం జరిగింది. ఆయన ఇలా తెలియజేశారు.

నాకు ఒక బస్తీకి వెళ్లవలసిందిగా ఆదేశం ఇవ్వడం జరిగింది. అది మిగతా బస్తీలను తినేస్తుంది. జనాలు దానిని యస్రిబ్ అని పిలుస్తారు. అదే మదీనా. -సహీహ్ బుఖారి: 1748

అదేవిధంగా టర్కీ చెందిన విశ్వ వ్యాప్తి సందేశపాత్ర గురించి కూడా దీర్ఘంగా యోచన చేయడం ద్వారా తెలుస్తుంది. ఇదివరకు పేర్కొనబడినట్లు పరిస్థితులన్నీ (circumstances) చాలా స్పష్టంగా దాని గురించి సూచన చేస్తున్నాయి.

టర్కీ కు ఉన్న కొన్ని నిర్దిష్ట ప్రత్యేకతల ఆధారంగా ఈ విధమైన అంచనాకు రావచ్చు. ఈ ప్రత్యేకతలు ఎంతో స్పష్టంగా మరే ముస్లిం దేశంలో కనిపించవు. ఆ ప్రత్యేకతలో నుంచి కొన్ని ఇక్కడ పేర్కొనడం జరుగుతుంది.

1) టర్కీ కు అద్భుతమైన భౌగోళికత ఉంది. ప్రాక్ పశ్చిమాల నడుమ ఒక జంక్షన్ గా ఉన్న ఏకైక ముస్లిం దేశం కూడా టర్కీనే.

2) అనేక కారణాల రీత్యా టూరిస్ట్ మ్యాప్లో కూడా టాప్ పొజిషన్లో ఉన్న ఏకైక ముస్లిం దేశం కూడా టర్కీనే. ఆ విధంగా యావత్ ప్రపంచం నుండి సందేశ గ్రహితలు స్వయంగా ప్రయాణం చేసి సందేశ దాత వద్దకు చేరుకుంటున్న ఏకైక ముస్లిం దేశంగా టర్కీ మారింది.

3) ప్రాచీన కాలంలో సందేశ కార్యం రాజకీయ మౌలిక సదుపాయాల (political infrastructure) ఆధారంగా జరిగింది. నేటి కాలంలో కొత్తగా చోటు చేసుకున్న మార్పుల రిత్యా సందేశ కార్యం సామాజిక మౌలిక సదుపాయాలు (social infra-structure) అవసరము. వాస్తవం ఏమిటంటే, ప్రస్తుతం ముస్లిం ప్రపంచంలో అత్యంత ఆవశ్యకమైన సామాజిక మౌలిక సదుపాయాలు లభించే ఏకైక ముస్లిం దేశం టర్కీనే. నేను నా ప్రయాణమప్పుడు దానిని సోషియో- ఎడ్యుకేషనల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (socio-

educational infrastructure) అని పేరు పెట్టాను.

4) టర్కీలోని ఆధునిక డెవలప్మెంట్ లో ముస్తఫా కమాల్ అతా తుర్క్ ది మద్దతు పాత్ర. అతను స్వభావికంగా ధైర్యవంతుడు, దృఢ సంకల్పం కలవాడు. టర్కీలో రాడికల్ రిఫార్మ్స్ (radical reform) తీసుకొచ్చింది ఇతనే. ఉదాహరణకు రోమన్ లిపిని టర్కీ భాష లిపిగా మార్చడం. పాశ్చాత్య విద్యా విధానాన్ని టర్కీకి వర్తింపజేయడం.

కమాల్ అతా తుర్క్ తీసుకొచ్చిన మార్పులను ధర్మ వ్యతిరేకమైనవి (anti religion) అనటం సరైనది కాదు. అతని మిషన్ ను స్తబ్దతకు వ్యతిరేకమైనది (anti stagnation) గా చెప్పుకోవడమే సరైనది. టర్కీ ప్రయాణంలో అక్కడే సుప్రసిద్ధ న్యూస్ ఏజెన్సీ (Anadolia Ajansi) ప్రతినిధికి ఇంటర్వ్యూ ఇస్తూ నేను- ఆధునిక టర్కీ కేస్ స్టడీ చేసినట్లయితే అది ఇస్లాంను సెక్యులర్ చేయలేదు. సెక్యురిజంను ఇస్లాం గా మార్చింది.

The case of modern Turkey was not one of secularisation of Islam, but in term of result, it was Islamization of secularism.

టర్కీలో కమాల్ అతా తుర్క్ చేపట్టిన రాడికల్ చర్యల పరిణామంగా ఎన్నో సానుకూల విషయాలు జనించాయి. ఉదాహరణకు సుదీర్ఘకాలం గా కొనసాగుతున్న స్తబ్దత బ్రద్దలైపోయింది. జనాలలో పారదర్శకత (openness) జనించింది. ఆధునిక విద్యా ప్రాచుర్యం పొందడం, పాశ్చాత్య నాగరికత నుండి చైతన్యం (dynamism) పొందడం, సానుకూల లౌకిక విలువలు (positive secular values) ప్రాచుర్యం పొందడం. ఇలాంటి కట్టడు లేకుండా ఆధునిక వనరులను వినియోగించుకోవడం, టర్కీ భాషకు రోమన్ లిపి చేర్చడం కారణంగా కంప్యూటర్ వేగవంతమైన అభివృద్ధి సులభతరం అవడం, గ్లోబల్ ఇంటరాక్షన్ (global interaction) సర్వసాధారణ మవ్వడం, వాస్తవిక మనస్తత్వం (realistic thinking) అలవర్చుకోవడం, వేర్పాటు వాదం (separatism) అంతమవడం, ప్రతి రంగంలోనూ ఆధునీకరణ (modernisation) జరగడం వగైరా...

ముస్తఫా అతా తుర్క్ మతావలంభికుడు కాదన్నది సుస్పష్టం. అతను ఒక లౌకికవాది. కానీ టర్కీలో ఉనికిలోకి వచ్చిన విప్లవాత్మక మార్పులు వాటి పరిణామం రిత్యా ఇస్లాం

సందేశ కార్యానికి సరికొత్త అవకాశాలకు తలుపులు తెరుచు కునేలా చేశాయన్నది నిరాకరించరాని వాస్తవం.

## 21. మనువు నావ

మరే దేశాలకు లేని ఒక విలక్షణమైన ప్రత్యేకత టర్కీకు ఉంది. అదేమిటంటే, మొదటి యుగానికి చెందిన ప్రవక్త అయినా నోవాహు (మనువు) నావకు చివరి మజిలీ అవ్వటం. దాదాపు వేల ఏళ్లకు పూర్వం నోవాహు కాలంలో ఒక పెద్ద జళ ప్రళయం సంభవించిన విషయం విధితమే. ఆ సమయంలో నోవాహు ప్రవర్త తన సహచరులను తీసుకొని ఒక నావాలో పవనమయ్యారు. ఆ నావ ప్రయాణం ప్రాచీన ఇరాక్ లో మొదలైంది. టర్కీ పిలుపు సరిహద్దులో ఉన్న అరారత్ పర్వత శ్రేణి పై నిలిచింది.

ఈ సంఘటన గురించిన ప్రస్తావన బైబిలు, ఖురాన్తోపాటు ఇతర చారిత్రక పుస్తకాలలోను ఒక గాధగా ఉండింది. కానీ ఆ నావ కచ్చితంగా ఎక్కడ ఉంది అన్న విషయం ఏ ఒక్కరికీ తెలియదు. దానికి కారణం ఏమిటంటే, తర్వాతి కాలంలో నిరంతరాయంగా మంచు కురవడం చేత ఈ లావుగా, మందపాటి మంచు పొర కింద అణిచివేయబడింది. ప్రస్తుత కాలంలో గ్లోబల్ వార్మింగ్ పరిణామంగా అక్కడక్కడ మంచు పొరలు కరగబట్టినాయి. అదేవిధంగా అరారత్ పర్వతం మీద ఉన్న మంచు పొర కూడా కరిగింది. ఆ తర్వాత ఆ నావ ఒక చారిత్రక సాక్షం అయింది.

20వ శతాబ్దపు చివరలో కొందరు పౌర విమానాలలో విహరిస్తూ పర్వతం మీదున్న నావను చూశారనే వార్తలు వస్తూ ఉండేవి. ఈ క్రమంలో 2010లో ఒక వార్త వచ్చింది. అదేమిటంటే కొంతమంది నిపుణులు ఆ పర్వతారోహణ చేసి అరారత్ పర్వతం పైకి చేరుకుని లావణ్య ప్రత్యక్షంగా గమనించారు. ఆ తర్వాత చెందిన ఒక ముక్కను తీసుకొని శాస్త్రీయ పరిశోధనలు కూడా జరిపారు. తద్వారా ఆ నామ వయసు కచ్చితంగా 4800 ఉంటుందని గుర్తించారు. నోవాహు జలప్రళయం కూడా సరిగ్గా అప్పుడే సంభవించినది.

A group of Chinese and Turkish evangelical explorers said they be-
lieve they may have found Noah%µ%s Ark-four thousand meters up

a mountain in Turkey. The team say they recoverd wooden specimes from a structure on Mount Ararat in eastern Turkey that carbon dating proved was 4,800 years old, around the same time the Ark is said to have been afloat. (The Times of India, New Delhi, April 28, 2010)

%ఖురాన్ లో నోవాహు నావ గురించి అనేక చోట్ల ప్రస్తావించడం జరిగింది. వాటిల్లో ఒకటే సూరె అన్కబుత్ లోని ఈ క్రింది వాక్యం.

**మరి మేము అతన్ని, ఓడలోని వారినీ కాపాడాము. ఇంకా ఆ సంఘటనను మేము సమస్త లోకవాసులకు (గుణపాఠం గరిపే) సూచనగా చేశాము. -29 : 15**

Then we saved him and those who were with him in the Ark, and made it a sign for mankind.

మనువు నావ ప్రవక్తలకు చెందిన ప్రాచీన స్మారకం. ఖురాన్ లోని పై వాక్యం ప్రకారం భవిష్యత్ తరాల రాళ్ల ఎరుకులోకి వచ్చి, అది వారి కొరకు సత్యధర్మం గురించిన ఒక చారిత్రక రుజువు అవ్వడం కోసం జరిగింది. అయితే ఇది సాదాసీదా విషయం కాదు. ఈ విశ్వదాప్త సంఘటనలను ప్రత్యక్ష పరచటం కోసం అనేక షరతులు అవసరమయ్యాయి. ఖురాను లోని 11:44 ప్రకారం ఆ నావ నిలబడటం కోసం భౌగోళికంగా ఒక విశ్వవ్యాప్త పాత్రను పోషించే స్థితిలో ఉన్న ఒక దేశం అవసరమైంది. ఇంకా ఒక నిర్ణీత సమయంలో నావ ప్రత్యక్షమవడం, అది ప్రత్యక్షమయ్యే నాటికి గ్లోబల్ కమ్యూనికేషన్ వివరణ విచ్చేసి ఉండటం, అదేవిధంగా ఈ సంఘటన జరిగిన నాటికి గ్లోబల్ టూరిజం కూడా విచ్చేసి ఉండటం, ప్రింటింగ్ ప్రెస్ దశ కూడా రావడం, తద్వారా ఖురాన్ ముద్రిత ప్రతులు జనాలకు అందించేందుకుగాను సంసిద్ధ పరచడం, ప్రపంచం పారదర్శక దశలోకి చేరుకోవడం. దానితోపాటు ప్రపంచం నుండి కొన్ని వస్తువులు అంతరించి ఉండటం, ఉదాహరణకు మతపరమైన అణిచివేత, కాఠిన్యం (rigidity), సంకుచిత్వం (narrow mindedness) వగైరా...

టర్కీలోని అరారత్ పర్వతం మీద నోవాహు (మనువు) నావ ఉండటం అనేది అనూహ్యమైన అరుదైన సంఘటన. పూర్తి నావ ప్రత్యక్షమయ్యే వరకు మంచు కరగటం, అక్కడిదాకా చేరుకునేందుకు దారులు ఏర్పడటం ఇవన్నీ నిస్సందేహంగా ఎంత పెద్ద సంఘటనలంటే, అవి టర్కీని టూరిస్ట్ మ్యాప్ లో నెంబర్ వన్ స్థానంలో నిలబెడతాయి. యావత్ ప్రపంచ మానవులు ఈ ప్రాచీన అద్భుతాన్ని వీక్షించేందుకు టర్కీ పోటెత్తుతారు. ఈ విధంగా టర్కీ వాసులకు వారు తమ దేశంలో ఉంటూనే పూర్తి ప్రపంచం వరకు దైవ సందేశాన్ని చేరవేసే అవకాశం లభిస్తుంది. ఆ సమయంలో టర్కీకి విచ్చేసిన పర్యాటకులకు నోవాహు నావ గురించి భవిష్యవాణి తెలుపబడిన ఖురాన్ ప్రతులే అత్యంత విలువైన బహుమానాలు ( gift item) అవుతాయి.

## 22. నోవాహు నావ – టర్కీ

పైన ప్రస్తావించినట్లు, నోవాహు ఓడ ప్రాచీన ఇరాక్ ప్రాంతం (మెసాపోటేమియా) నుండి రవాణా అయ్యింది. అది ఎటుపడితే అటు వెళ్లే అవకాశం ఉండినప్పటికినీ అది ఒక ప్రత్యేక దిశ వైపు ప్రయాణించింది. అలా ప్రయాణిస్తూ టర్కీ తూర్పు సరిహద్దున ఉన్న ఒక పర్వతం మీద ఆగిపోయింది. అది తీవ్రమైన మంచు ప్రదేశం. అందువల్ల ఆ ఓడ భారీగా మంచు కురిసిన పరిణామంగా అది ఒక పెద్ద మంచు పొర కింద ఖననమైంది. ఆ విధంగా సుదీర్ఘ కాలం పాటు సాగిన ఫాసిలైజేషన్ (fossilization) ప్రక్రియ పరిణామంగా అదొక శిలగా మారింది. ఆ విధంగా ఓడ సురక్షితం అయ్యింది. మళ్లీ 21వ శతాబ్దంలో మంచు కరిగిన పరిణామంగా ప్రత్యక్షమై వెలుగులోకి వచ్చింది.

ఇదంతా ఎందుకు జరిగిందంటే, నోవాహు ఓడకు ఎన్నో భిన్నమైన ఆప్షన్స్ (options) ఉన్నప్పటికీ, అది టర్కీలోని పర్వతమనే కేవలం ఒకే ఒక ఆప్షన్ ఎన్నుకుంది. నిస్సందేహంగా భగవంతుని మార్గదర్శకత్వంతోనే ఇదంతా జరిగింది. ఈ వ్యవహారాన్ని మనం ఒక యాదృచ్ఛిక సంఘటనగా చూడలేము. మనం దీనిని కచ్చితంగా సృష్టికర్త ప్రణాళిక రీత్యా జరిగిన ఒక సంఘటన అనే భావించాలి.

ఈ వ్యవహారంపై దృష్టి సారించడం వల్ల తెలిసింది ఏమిటంటే, నోవాహు ఓడ, భగవంతుడు కోరుకున్న పాత్రను పోషించేలా చేయడానికి ఎన్నో విలక్షణాలు గల టర్కీనే అత్యంత అనువైన

ప్రదేశం అవ్వటం. భవిష్యత్తులో టర్కీ ఒక ముస్లిం దేశమవనున్నదని కూడా భగవంతుడికి ముందే తెలుసు. తూర్పు పశ్చిమ దేశాల నడుమ టర్కీ ఒక జంక్షన్ గా ఉందన్నది కూడా భగవంతుడి ఎరుకలో ఉన్న విషయమే. అనేక కారణాలవల్ల యావత్ ప్రపంచ పర్యాటకులు టర్కీకి వస్తారన్న విషయమునూ, వీటన్నిటితో పాటు ముస్లిం దేశాల సుదీర్ఘ జాబితాలో మత చాందసవాదం (religious fanaticism) లేని ఏకైక ముస్లిం దేశం కూడా టర్కీనే అని ఆ పరాత్పరుడికి విధితమే. పై కారణాల రీత్యా నోవాహు ఓడ తన పాత్రను పోషించేందుకు అత్యంత అనుకూల ప్రదేశం టర్కీ.

ఆ ఓడ పోషించాల్సిన పాత్ర నిస్సందేహంగా సందేశ కార్యమే. అంటే, భగవంతుని సృష్టి ప్రణాళిక గురించి స్త్రీ, పురుషులందరికీ తెలియజేయడం. ఈ ఉద్దేశంతోనే నోవాహు నావ ఒక చారిత్రక సాక్ష్య (historical evidence) స్థాయిని కలిగి ఉంది. ఇది ప్రవక్త నోవాహు ద్వారా ప్రత్యక్షమైన భగవంతుని ప్రణాళికలోని ఒక చారిత్రక స్మారకం. ఈ ఓడ ప్రత్యక్షంగా నోవాహు చరిత్రకు చెందిన భౌతిక సాక్ష్యమయితే, పరోక్షంగా సమస్త ప్రవక్తలకు చెందిన భౌతిక సాక్ష్యమే.

ప్రళయం కంటే మునుపే సమస్త మానవాళికి భగవంతుని సృష్టి ప్రణాళిక ఏమిటన్నది అనుభవపూర్వకంగా ప్రకటితం అవ్వాలని అల్లాహ్ కోరుకున్నాడు. ఏది ఏమైన, ఈ నావ భగవంతుని సృష్టి ప్రణాళికకు చెందిన ఒక నిరాకరించరాని సాక్ష్యము. అనేక కారణాల రిత్యా ఈ సాక్ష్య నెరవేర్పుకు అన్నిటికన్నా అనుకూలమైన ప్రదేశం టర్కీ.

సర్వసాధారణంగా పూర్తి ప్రపంచ మానవులతో పాటు, ప్రత్యేకించి టర్కీ ముస్లింలు కూడా ఈ దైవిక ప్రణాళికను అర్థం చేసుకుని దాని పరిపూర్తికి తమ శాయా శక్తుల ప్రయత్నించాలి. ఉదాహరణకు, ఆ నావ ఆగిన ప్రదేశాన్ని ఒక టూరిస్ట్ స్పాట్ (tourist spot) గా తీర్చిదిద్దాలి, అక్కడి రాకపోకలకు అవసరమయ్యే సమస్త సౌకర్యాలను కల్పించాలి, అక్కడ సుశిక్షితులైన కార్యకర్తలు విరివిగా ఉండేలా చూసుకోవాలి, లైబ్రరీ కూడా ఏర్పాటు చేయాలి. అందులో ఖచ్చితంగా విభిన్న భాషల ఖురాన్ అనువాదాలను డిస్ట్రిబ్యూషన్ కోసమో లేదా అమ్మకానికో ఉండేలా తప్పక ఏర్పాటు చేయాలి. నోవాహు నావను రుజువుగా చూపిస్తూ దైవదౌత్య మిషన్ జనాలకు సంతృప్తికరంగా అర్థమయ్యేలా ఉన్నతమైన ఏర్పాట్లు చేయాలి.

నోవాహు నావ ప్రత్యక్షమైన ప్రదేశం కేవలం ఏదో ఒక నావ ప్రత్యక్షత జరిగిన ప్రదేశంగా మిగిలిపోకూడదు. అది అన్ని కోణాల్లోనూ ఆధ్యాత్మిక సందేశ కేంద్రమవ్వాలి.

భగవంతుని సృష్టి ప్రణాళిక ప్రకారం మన భూమికి రెండు జల ప్రళయాలు నిర్ణీతమయ్యాయి. అందులో ఒకటి ప్రవక్త నోవాహు కాలానికి చెందినది. రెండోది మానవ చరిత్ర ముగింపప్పుడు సంభవించనుంది. నోవాహు నావ మొదటి జల ప్రళయం గురించి ఒక స్మారకంగా, రెండవ జల ప్రళయం గురించి అదొక చారిత్రక రిమైండర్ (historical reminder) వంటిది. 21వ శతాబ్దపు మొదటి పావు భాగంలో నోవాహు నావ ప్రత్యక్షత- ''ఓ ప్రజలారా! సంసిద్ధం అవ్వండి. ఎందుకంటే ప్రళయం సంభవించే సమయం దగ్గర్లోనే ఉంది'' అనే ఒక హెచ్చరిక లాంటిది.

ఈ భగవంతుని సృష్టి ప్రణాళికను అర్థం చేసుకున్న వారు అదృష్టవంతులు. వారు దేనిని పరిపూర్తి చేసే అల్లాహ్ సమక్షంలో మహోన్నత ప్రతిఫలం పొందేందుకు అర్హులయ్యారు. వాస్తవం ఏమిటంటే, వేల ఏండ్ల వరకు మంచు పొరలో ఖననమైన తర్వాత నోవాహు నావ ప్రత్యక్షమవడం, ఇస్రాఫీల్ దూత శంఖారావానికి ముందు కాలానికి చెందిన అన్నిటికంటే పెద్ద సంఘటన. దీని తర్వాత మిగిలి ఉన్నది ఇస్రాఫీల్ దూత శంఖారావమే. అది-ఆచరణాల సమయం ముగిసిపోయింది వాటి ప్రతిఫలాలు పొందే కాలం ఆసన్నమైందని చివరిసారిగా తెలియజేసే ప్రకటన. (వివరాలకు ప్రలయ ఘంటికలు పుస్తకం చదవగలరు)

## 23. టర్కీ ఎంపిక

మొదటి ప్రపంచ యుద్ధం (1914 - 1918) మిత్ర రాజ్యాలు (Allied Powers), కేంద్ర రాజ్యాలు (Axis powers) అనే రెండు సమూహాల మధ్యన జరిగింది. ఆ రెండు సమూహాలలో దేనితో చేతులు కలపాలి అన్నది అప్పట్లో టర్కీ ముందున్న ప్రశ్న. ఆ సమయంలో మౌలానా మొహమ్మద్ అలీ జోహార్ (మరణం 1931) తన ఆంగ్ల వార పత్రికైన కామ్రేడ్ (comrade) లో ఒక సుదీర్ఘ వ్యాసం ప్రచురించారు. ఆ వ్యాసంలో ఆయన తురుకులు కేంద్ర రాజ్యాలను ఎన్నుకోవలసిందిగా సలహా ఇచ్చారు. చివరికి టర్కీ మొదటి ప్రపంచ యుద్ధంలో తన అంతర్గత పరిస్థితుల రీత్యా కేంద్ర రాజ్యాలలో చేరింది. కానీ ఆ యుద్ధంలో జర్మనీ నాయకత్వం వహిస్తున్న కేంద్ర రాజ్యాలు ఓడిపోయాయి. దాని పరిణామంగా

టర్కీ తీవ్రమైన రాజకీయ నష్టం భరించాల్సి వచ్చింది.

నేడు 21వ శతాబ్దంలో టర్కీ కి మరో ఎంపికను సూచించాల్సిన సమయం వచ్చింది. ఈ ఎంపిక సందేశ కార్యానికి సంబంధించినది. ఇది ఏదో ఒక సమూహానికి మద్దతు ఇవ్వడానికో లేదా మరేదో సమూహానికి వ్యతిరేకంగానో చేసే ఎంపిక కాదు. ఇది పూర్తి మానవాళిని లక్ష్యంగా చేసుకునే చర్య. ఈ సందేశ కార్యాన్ని మొత్తం మానవాళి ఎంపిక చేసుకోవాలి. అంతేకానీ ఇది ఏదో ఒక సమూహానికి పరిమితం కాదు.

అంతేకాక, ఈ సందేశ కార్య ఎంపిక ఒక రాజకీయేతర మిషన్ కు చెందినది. ఈ ఎంపికలో ఓటమి, వైఫల్యాల ఊసే లేదు. ఈ ఎంపిక ఏదో ఒక సమూహపు శత్రుత్వంపై ఆధారపడి లేదు. ఇది మొత్తం మానవాళి సద్భావన పై ఆధారపడి ఉంది. దీని ప్రారంభంలోను విజయమే ఉంది, దీని ముగింపులోనూ విజయమే ఉంది.

## 24. సందేశ దాత గుమ్మంలోకి సందేశ గ్రహీత

బాగా విద్యాబుద్ధులు గడించిన ఒక ముస్లింతో పరిచయం అయింది. ఆయన అరబ్ దేశాలను పర్యటించి ఉన్నాడు. ఆ పర్యటనలో ఒక వింత విషయం కాన వచ్చిందని నాతో చెప్పాడు. అదేమిటంటే, ప్రపంచ నలుమూలల నుంచి తరచుగా అక్కడికి వస్తున్న పర్యాటకులు. అరబ్ దేశలలో ఎన్నో చారిత్రక కట్టడాలు ఉన్నాయి. అంతేకాక చాలా నగరాల్లో అద్భుతమైన మసీదులు నిర్మించబడ్డాయి. ఈ కట్టడాలను తిలకించేందుకు ప్రతిరోజు పెద్ద సంఖ్యలో విదేశీ పర్యాటకులు అక్కడికి వస్తుంటారు. పైగా, చాలామంది విదేశీయులు అరబ్దేశాల్లో పరిపాలక, ఆర్థిక కార్యాలయాల్లో పనిచేస్తుంటారు. ఇలా విదేశాల నుంచి వచ్చిన వారు అరబ్దేశాలలో విస్తారంగా జీవిస్తున్నారు. ప్రతి రోజు పౌర విమానాలలో వీరి రాకపోకలను ఏ వ్యక్తి అయినా ప్రతిచోట చూడగలుగుతాడు.

ఈ రిపోర్టు విని నేను- దీనిని సందేశ కార్య దృష్టి కోణంలో చూసినట్లయితే, సందేశ గ్రహితే స్వయంగా సందేశ దాత గుమ్మంలోకి వస్తున్నాడని, అతడు మౌన భాషలో మీ వద్ద ఉన్న దైవ గ్రంథాన్ని అధ్యయనం చేసేందుకు గాను మాకు ఇవ్వండి అంటున్నాడు అని భావించడమే సరైనది అన్నాను.

కానీ ముస్లిములలో సందేశ కార్యమనే ఆలోచనే లేదు. అందుచేత, ఈ ముస్లిమేతరులకు అర్థమయ్యే భాషలో ఖురాన్ అనువాదాలను ఇవ్వాలన్న ఆలోచన గానీ, ఇస్లాం కు చెందిన శాంతియుత సందేశాన్ని వారికి తెలియజేయాలన్న ఆసక్తి గాని వారిలో లేవు. అల్లాహ్ ముస్లిం సమాజంపై విధించిన బాధ్యతను నెరవేర్చాలి. అంటే, 2:143 ప్రకారం అల్లా సందేశాన్ని జనాలకు ప్రభావంతంగా తెలియజేయాలి. భగవంతుని సృష్టి ప్రణాళిక గురించి జనాలకు అవగతపరచాలి. ప్రయాదినాన వారికి అల్లాహ్ సమక్షంలో హాజరు పరచడం జరుగుతుందన్న విషయాన్ని తెలియపరచాలి. అక్కడ వారి శాశ్వత భవిష్యత్తు గురించిన నిర్ణయం జరుగుతుందన్న విషయం గురించి అవగాహన పరచాలి.

ఇస్లాం ప్రవక్త మిషన్ కూడా సందేశ కార్యమే. ఖురాన్ ఒక సందేశ గ్రంథము. ముస్లిం సమాజం సందేశ దాత వంటి సమాజము. కానీ వింతైన విషయం ఏమిటంటే, ప్రస్తుత కాలంలో ముస్లింలలో సందేశ కార్యం గురించిన స్పృహనే లేదు. నేడు మనం చేయాల్సిన అన్నిటికంటే ప్రముఖమైన పని ఏమిటంటే, ముస్లింలలో సందేశ స్పృహను మేల్కొల్పడం.

## 25. గ్లోబల్ సందేశం

పర్యాటక రంగం ఆధునిక యుగంలో పురుడు పోసుకుంది. క్రీస్తు శకం 17వ శతాబ్దంలో ఇది ప్రారంభమైంది. పర్యాటకం ఒక సుప్రసిద్ధ గ్లోబల్ లేజర్ ఆక్టివిటీ. వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ లెక్కల ప్రకారం ఒక దేశం నుంచి మరో దేశానికి ప్రయాణించే వారి సంఖ్య 1997లో 631 మిలియన్లు కాగా, 2020 అది 1.6 బిలియన్లకు చేరుకుంటుందని అంచనా. ఈ పర్యాటకులలో ముస్లిం దేశాలకు ప్రయాణం చేస్తున్నది అధిక శాతం ముస్లిమేతరులే. ఈ తతంగాన్నంతా చూస్తుంటే సందేశ గ్రహీతే స్వయంగా సందేశ దాత గుమ్మంలోకి వచ్చాడా అనిపిస్తుంది. అంటే, ఈ పర్యాటక రంగం సందేశ గ్రహీతను, సందేశ దాత గుమ్మం వరకు చేర్చింది. ఇది సందేశ కార్యానికి చాలా పెద్ద అవకాశం అని చెప్పవచ్చు. సిపిఎస్ ఇంటర్నేషనల్ మార్గదర్శకత్వంలో ప్రపంచంలోని వివిధ ప్రదేశాలలో పర్యాటక రంగాన్ని సందేశ అవకాశంగా వినియోగించుకోవడం జరుగుతుంది. వాటిలోని రెండు ప్రదేశాలైన టర్కీ ఇజ్రాయిల్ గురించి ఇక్కడ ప్రస్తావించడం జరుగుతుంది.

సుల్తాన్ అహ్మద్ మసీదు (బలూ మసీదు) టర్కీలోని ఇస్తాంబుల్ లో ఉంది. ఉస్మాని పాలకుడైన అహమద్-1 పరిపాలన కాలంలో 1609 లో దీనిని నిర్మించడం జరిగింది. ఈ చారిత్రక మసీదులో ప్రతి ఏటా లక్షల సంఖ్యలో పర్యాటకులు వస్తారు. ఈ పర్యాటకుల నడుమ మసీదు నిర్వాహకులు ఇంగ్లీష్, చైనీస్, హిందీ, రష్యన్ తదితర భాషలలో ఖురాన్ అనువాదాలను పంపిణీ చేస్తారు. ఉదాహరణకు 19 ఏప్రిల్ 2017 లో చైనా ఉపాధ్యక్షురాలు అయిన "లియు యండంగ్ (Liu Yandong)" ఈ చారిత్రక మసీదు సందర్శనకు వెళ్ళినప్పుడు ఆ మస్జిద్ మామగా ఉన్న వ్యక్తి ఆమెకి చైనీస్ అనువాద ఖురాన్ ప్రతిని బహుకరించారు.

బలూ మసీదు తో పాటు టర్కీలోని సులైమానియా మసీదు, రుస్తుం పాషా మసీదులు కూడా పర్యాటకులకు ఖురాన్ అనువాదాలు, ఇస్లాం పరిచయ చిరు సంకలనాలను, కరపత్రాలను పంపిణీ చేయడం జరుగుతుంది. అదేవిధంగా వివిధ టూరిస్ట్ ప్రదేశాలలో టూరిస్ట్ గైడ్ల ద్వారా టర్కీలో సందేశ కార్యం "లో ప్రొఫైల్" లో నిర్వహించబడుతుంది. ఉదాహరణకు "చెం సింసెక్"అనే వ్యక్తి ఇస్తాంబుల్ కి చెందిన ఒక లైసెన్స్ పొందిన టూరిస్ట్ గైడ్. గత ఏడేళ్లుగా ఆయన తన పర్యాటకుల నడుమ సందేశ కార్యం కూడా చేస్తున్నారు. ఆయన తన పర్యాటకులకు ఇస్లాం గురించి పరిచయం చేయించడమే కాక, వారికి ఖురాన్ అనువాదములను కూడా అందిస్తున్నారు. ఆ విధంగా ప్రతి ఏటా టర్కీలో రెండు లక్షల కంటే అధికంగా పర్యాటకుల నడుమ సందేశ కార్యం జరుగుతుంది.

టూరిస్టులు అత్యధికంగా ప్రయాణించే మరో దేశం ఇజ్రాయిల్. ఇజ్రాయిల్ లో ఉన్న సమ శీతోష్ణస్థితి, బీచ్లు, ప్రాచీన స్మారకాలతో పాటు మరెన్నో చారిత్రకమైన, మతపరంగా ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలు ఉన్నాయి. వీటి కారణంగా 2017లో 3.6 మిలియన్ల టూరిస్టులు ఇజ్రాయిల్ కి వచ్చారు. ఇక్కడ darussalam for introducing Islam ద్వారా ఎరుషలేములోని ప్రాచీన నగరమైన బైతుల్ ముఖద్దస్ చుట్టుప్రక్కలి పర్యాటకుల నడుమ సందేశ కార్యం నిర్వహించడం జరుగుతుంది. అంతేకాక, నాసిరహ్, హైఫాతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా సందేశ కార్యం జగుతుంది.

ఉదాహరణకు ఉత్తర ఇజ్రాయిల్ లోనే ఒక పోర్ట్ సిటీ ఉంది. దానిని ఇంగ్లీషులో అక్రే (acre) అని, హెబ్రూ భాషలో అక్కో (Akko) అని పిలవటం జరుగుతుంది. ఇదో చారిత్రక

నగరం. దానిలో బస్సు చేయడానికి అనేక ప్రదేశాలు ఉన్నాయి. బహాయిబ్ మత కేంద్ర కార్యాలయం కూడా ఇందులోనే ఉంది. ఈ నగరంలోని కొంత ప్రాచీన భాగం యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాలలో చేర్చబడింది. ఈ కారణాల వల్ల ప్రపంచ నలుమూలల నుండి పర్యాటకులు అక్కడికి విరివిగా వస్తుంటారు. అక్కడ ''మస్జిదుల్ అల్ జజార్'' అనే ఒక సుప్రసిద్ధ మసీదు కూడా ఉంది. ఈ మసీదుకు పర్యాటకులు కుప్పలు తెప్పలుగా వస్తుంటారు. అందువల్ల ఇజ్రాయిల్ లో దావా వర్క్ చేసే మా సహచరులు ఆ మసీదులో ఖురాన్ పంపిణీ కొరకు ఒక స్టాండ్ ని పెట్టారు. అక్కడి నుండి ప్రతి రోజు వందల కొద్ది పర్యాటకుల నడుమ వివిధ భాషలలో ఖురాన్ అనువాదాలను పంపిణీ చేయడం జరుగుతుంది. పూర్తి ఇజ్రాయిల్ లో ప్రతి ఏటా ఒక లక్ష కంటే అధికంగా ఖురాన్ అనువాదాలు పర్యాటకులకు పంచడం జరుగుతుంది.

ఈ విధమైన సందేశ సంఘటనలు ప్రపంచంలో శాంతియుత రీతిలో సందేశ కార్యం నిర్వర్తించడం చాలా సులువని చాటి చెబుతున్నాయి. అందువల్ల సి.పి.ఎస్ ఇంటర్నేషనల్ సంస్థ ఇప్పటివరకు 36 కంటే అధిక భాషలలో ఖురాన్ కు చెందిన అర్థవంతమైన అనువాదాలు అచ్చు వేయించింది. వాటి ద్వారా వ్యక్తిగతంగాను, సామూహికంగాను సందేశ కార్యం నిర్వహించవచ్చు. మీరు కూడా ఈ సందేశం విషయంలో భాగస్తులు అవ్వండి. భగవంతుని సందేశాన్ని ప్రపంచంలోనే ప్రతి గుడారానికి, ప్రతి భవనానికి వ్యక్తిగతంగానో లేక సామూహికంగానో చేరవేసే మార్గమవ్వండి.

**సమాప్తం**

# MAULANA WAHIDUDDIN KHAN
## English Books Free Download

**CPS INTERNATIONAL**

Presenting Islam Relevant to the Modern Age

WEBSITE: **WWW.CPSGLOBAL.ORG**

CONTACT US AT: **INFO@GLOBAL.ORG**

## DISCOVER GOD
By Contemplating on His Creation

NAME OF BOOK

1. DISCOVERING GOD
2. REALIZATION OF GOD
3. ATTRIBUTED OF GOD
4. MAN AND GOD
5.REMEMBRANCE OF GOD
6. IN SEARCH OF GOD
7. GOD-ORIENTED LIFE
8. THE CONCEPT OF GOD
9. THE WAY TO FIND GOD

## RELIGION AND SCIENCE
Rational Interpretation of Religion

NAME OF BOOK

1. GOD ARISES
2. RELIGION AND SCIENCE
3. ISLAM: THE VOICEOF HUMAN NATURE
4. ISLAM AS IT IS
5.THE VISION OF ISLAM
6. DISCOVER ISLAM

## SEARCH FOR TRUTH
Creation Plan of God

NAME OF BOOK

1. THE PURPOSE OF CREATION
2. REFLECTIONS OF LIFE AND DEATH
3. THE FINAL JOURNEY
4. LIFE, DEATH AND BEYOND
5. SEARCH FOR TRUTH
6. MAN KNOW THYSELF
7. THE REALITY OF LIFE
8. THE PURPOSE OF LIFE
9. THE CREATION PLAN OF GOD
10. GOD AND LIFE HEREAFTER

## ISLAMIC SPIRITUALITY
Developing a Paradisiacal Personality

NAME OF BOOK

1. TAZKIYAH:PURIFICATION OF THE SOUL
2. LEADING A SPIRITUAL LIFE
3. SPIRITUALITY IN ISLAM

## WISDOM OF LIFE
Living in Hope and Positivity

NAME OF BOOK

1. LIVING IN HOPE: OPPORTUNITIES AMIDST PROBLEMS
2. THE SECRET OF SUCCESS
3. THE MORAL VISION

## THE QURAN

God's Preserved Guidebook for Man

NAME OF BOOK

1. THE QURAN TRANSLATION ( IN 30 LNG)
2. QURAN COMMENTARY
3. DISCOVERING THE QURAN
4. THE QURAN: AN ABIDING WONDER
5. THE QURAN FOR ALL HUMANITY
6. QURANIC WISDOM
7. QURAN POCKET GUIDE
8. THE GOOD LIFE
9. A TREASURY OF THE QURAN

## APPLICATION OF PROPHETIC MODEL

Guidance for All Mankind

NAME OF BOOK

1. 100 PRINCIPLES FORPURPOSEFUL LIVING
2. MUHAMMAD: A PROPHET FOR ALL HUMANITY
3. THE PROPHET MUHAMMAD: A SIMPLE GUIDE TO HIS LIFE
4. AN ISLAMIC TREASURY OF VIRTUES
5. MUHAMMAD:THE IDEAL CHARACTER
6. WORDS OFTHE PROPHET MUHAMMAD
7. THE PROPHET MUHAMMADPOCKET GUIDE

## REDISCOVER ISLAM
## Differentiate between Islam and Muslims

NAME OF BOOK

1. ISLAM REDISCOVERED
2. WHAT IS ISLAM?
3. A SIMPLE INTRODUCTION TO ISLAM
4. INTRODUCING ISLAM
5. PRINCIPLES OF ISLAM
6. THE TEACHINGS OF ISLAM
7. ISLAM AND SULTAN
8. THE MAN ISLAM BUILDS
9. SPIRIT OF RAMADAN
10. RAMADAN:A MONTH OF PURIFICATION

## ISLAM AND THE MODERN AGE

Interpretation of Islam in Contemporary Style

NAME OF BOOK

1. THE ROLE OF ULAMA INTHE MODERN AGE
2. ISLAM: THE CREATOROF THE
3. THE SEEKER'S GUIDE
4. SIMPLE WISDOM
5. ISLAM AND THE MODERN MAN
6. ISLAM IN HISTORY
7. THE REVOLUTIONARY ROLE OF ISLAM
8. ISLAM STANDS THE TEST OF HISTORY
9. THE SHARIAH AND ITS APPLICATION

## TRUE FACE OF ISLAM

Religion of Peace

NAME OF BOOK

1. THE CONCEPT OF JIHAD IN ISLAM
2. THE POLITICALNTERPRETATION
3. THE TRUE JIHAD
4. ISLAM AND HUMAN WELFARE
5. TABLIGH MOVEMENT
6. ISLAM POCKET GUIDE
7. ISLAMIC FUNDAMENTALISM

## WOMEN IN ISLAM

Builders of Humanity

NAME OF BOOK

1. WOMAN BETWEEN ISLAM AND WESTERN SOCIETY
2. WOMAN BETWEEN ISLAM AND
3. THE SECRET OF ASUCCESSFUL FAMILY LIFE
4. POLYGAMY AND ISLAM
5. CONCERNING DIVORCE
6. HIJAB IN ISLAM

## PEACE IN ISLAM

Peace for the Sake of Peace

NAME OF BOOK

1. THE IDEOLOGY OF PEACE
2. ISLAM AND PEACE
3. ISLAM AND WORLD PEACE
4. THE DAWN OVER KASHMIR
5. PEACE IN KASHMIR
6. HOW TO ESTABLISH PEACE IN THE HOLY LAND
7. THE AGE OF PEACE
8. NON-VIOLENCE AND ISLAM
9. MANIFESTO OF PEACE

## INTERFAITH DIALOGUE

For Mutual Learning and Peace-Building

NAME OF BOOK

1. NON-VIOLENCE AND PEACE-BUILDING
I IN ISLAM
2. MANIFESTO OF PEACE
3. UNIFORM CIVIL CODE

## THE ALARM OF DOOMSDAY

The Beginning of the End of Human History

NAME OF BOOK

1. INTERPRETATION OF HUMAN HISTORY
2. PARADISE: THE FINAL PHASE OF THE
3. GLOBAL WARMING: THE DIVINE WARNING OF DOOMSDAY

## CALL TO GOD

Conveying the Divine Message to All

NAME OF BOOK

1. THE CALL OF THE QURAN
2. RE-PLANNING OF THE ISLAMIC
3. THE PROPHETIC ROLE OF NOAH
4. DAWAH MADE SIMPLE
5. DAWAH: THE MISSION OF
6. CALLING PEOPLE TO GOD
7. ISLAMIC ACTIVISM
8. THE GARDEN OF PARADISE
9. THE ROAD TO PARADISE

## ISLAM

### God-Centred Religion

NAME OF BOOK

1. DOES GOD EXIST?
2. THE DISCOVERY OF GOD
3. MAN DOES NOT STAND ALONE
4. MAN AND GOD
5. DOES THE WORLD OF THE HEREAFTER
6. THE DESTINATION OF MAN
7. THE IDEOLOGY OF LIFE
8. THE CREATION PLAN OF GOD

## ISLAM

### God-Centred Religion

NAME OF BOOK

1. GOD-ORIENTED LIFE
2. THE IDEOLOGY OF PEACE
3. THE ROOT CAUSE OF TERRORISM
4. PEACE IN ISLAM
5. PEACE IN THE QURAN
6. THE IDEOLOGY OF SPIRITUALITY
7. TAZKIYAH: PURIFICATION OF THE SOUL
8. KASHMIR: AN INTRODUCTION TO PARADISE

## ISLAM

### God-Centred Religion

NAME OF BOOK

1. GLOBAL WARMING OR DIVINE
2. THE CRISIS OF MUSLIMS
3. ABOUT THE QURAN
4. ABOUT THE HADITH
5. THE SPIRIT OF SALAT
6. RAMADAN: THE MONTH OF FASTING
7. ZAKAT: THE PRESCRIBED CHARITY
8. HAJJ:THE PILGRIMAGE TO MAKKAH

## LIST OF ENGLISH LEAFLETS

1. About the Hadith
2. About the Quran
3. Does God Exist?
4. Does the World of the Hereafter Exist?
5. Global Warming or Divine Warning
6. God-Oriented Life
7. Hajj: The Pilgrimage to Makkah
8. Kashmir: An Introduction to Paradise
9. Man and God
10. Man Does Not Stand Alone
11. Peace in Islam
12. Peace in the Quran
13. Ramadan: The Month of Fasting
14. Tazkiyah: Purification of the Soul
15. The Creation Plan of God
16. The Crisis of Muslims
17. The Destination of Man
18. The Discovery of God
19. The Ideology of Life
20. The Ideology of Peace
21. The Ideology of Spirituality
22. The Root Cause of Terrorism and Its Solution
23. The Spirit of Salat
24. Zakat: The Prescribed Charity

నేటి కాలంలో విశ్వవ్యాప్తంగా ఇస్లాం సందేశ కార్యానికి అనుకూలంగా జనించిన సంభావ్యతలను తెలుసుకోవడం, వినియోగించుకోవడం నిస్సందేహంగా ముస్లింలపై ఉన్న అన్నిటికన్నా పెద్ద విధి. ముస్లింలు గనక ఈ పనికి బూనితే, వారు ఇతర మానవాళికి ఒక గొప్ప దైవిక బహుమానం అందించిన వారు అవుతారు.

- మౌలానా వహీదుద్దీన్ ఖాన్

CPS International
centre for peace & spirituality
www.cpsglobal.org
info@cpsglobal.org

Goodword
www.goodwordbooks.com
info@goodwordbooks.com

ISBN: 978-93-91481-78-0
9 789391 481780